# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక

http://www.tfas.net    http://www.TeluguJyothi.com    May – June 2013




# DENTISTRY FOR THE ENTIRE FAMILY

Member of ADA, NJDA & AEGD

## DENTAL ILLUMINATIONS

### Madhavi V. Kadiyala DDS & Associates

## General and Cosmetic Dentistry

- Digital Radiography X-Ray with Less Radiation
- Oral Hygiene, Sealants. Fluoride
- Bonding, Porcelain Veneers & Lumineers
- Teeth Whitening
- Periodontal Treatment
- One Visit Root Canals
- Metal Filling Replaced with White Restorations
- Surgical & Non Surgical Extractions
- Porcelain Crowns, Bridges & Complete Dentures

**Walk-ins & New Patients Welcome    Most Insurance Plans Accepted**

**Please Call For Appointments at Two Convenient Locations**

660 Princeton Meadows
Shopping Center,    609-275-9688
Plainsboro Road
**Plainsboro, NJ 08536**

Hopewell Crossing
800 K Denow Road    609-303-0571
(Next to Stop & Shop)
**Pennington, NJ 08534**

# PLAINSBORO PRINCETON MEDICAL ASSOC.

**Dr. Aruna Chakrala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Sureka Reddy, MD**
BOARD CERTIFIED FAMILY MEDICINE

**Dr. Sangeeta Buddala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Pramila Veera Swamy, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

***OPEN 7 DAYS A WEEK!***

Blood Draws • 2D Echo Cardiograms • EKG • All Immunization Including Travel Vaccines • Minor Skin Procedures Including Wart Removals, ***LASER SERVICES,*** Dietician, Diabetic Management, Joint Injections, Pap Smears

666 Plainsboro Road, Suite 1020 • Plainsboro, NJ 08536

***CALL TODAY 609-799-5000***

**OFFICE HOURS: MON-FRI 8AM-8PM, SAT & SUN 8AM-2PM**
**LANGUAGES: ENGLISH, TELUGU, HINDI, MARATHI, SPANISH**
**AGE GROUPS : 8 YEARS & ABOVE**

# తెలుగు కళా సమితి

## The Telugu Fine Arts Society, Inc

(A tax exempt and not for profit corporation)

54 Erie Ave, Rockaway, NJ 07866

# తెలుగు జ్యోతి

సంపుటి: 30 సంచిక: 3

మే – జూన్ 2013

**Editor: Murty P. Bhavaraju**, Phone (908) 252-9434

Mail articles to: 231 Marcia Way, Bridgewater, NJ 08807 or murty.bhavaraju@gmail.com

**Associate Editors: Anantha Sudhaker Uppala; Diwakar Peri** - Production Support; **Radha Kasinadhuni** - Essays & Community News; **Syamaladevi Dasika** - Stories; **Dr. Vaidehi Sasidhar** – Poems.

**Kanaka Tatikola** and **Vasant Naidu Tanna** representing TFAS Board of Trustees.

**Board of Trustees**
**April 2012 – March 2014**

**President**
***Manju Bhargava***
54 Erie Ave
Rockaway, NJ 07866
(973) 983-0596
president@tfas.net

**Vice-President**
***Vasant Naidu Tanna***
287 Pinelli Drive
Piscataway, NJ 08854
(732) 319-8155
vicepresident@tfas.net

**Secretary**
***Srinivasarao Gandi***
208 Margaret Ct.
South Plainfield, NJ 07080
(732) 221-8017
secretary@tfas.net

**Treasurer**
***Suresh Makam***
13 Alexis Lane
Edison, NJ 08820
(732) 494-1370
treasurer@tfas.net

**Annual Events**
***Bindu Madiraju***
(732) 609-1836
events@tfas.net

**Youth Services**
***Kanaka Tatikola***
(908) 720-5050
youth@tfas.net

**Membership Services**
***Ananta Sudhaker Uppala***
(908) 251-5330
membership@tfas.net

**IT Services**
***Satya Nemana***
(732) 762-7104
info@tfas.net

**Community Affairs**
***Ramesh Chandra***
(732) 900-2109
community@tfas.net

**Advisors**
***Dr. Murty Bhavaraju***
***Mr. Damodar Gedala***
***Dr. Suneetha Kanumuri***

**Founder Editor:**
**Late Kidambi Raghunath**

## మా మాట

జీవరస వాహిని గంగమ్మ క్రోధానికి ఉత్తరాఖండ్ అతలాకుతలమయింది. ఉమామహేశ్వరులు రమించే హిమభూములు రుద్రభూములయ్యాయి. పుణ్యక్షేత్రాలు స్మశానవాటికలయాయి. ఎడతెగని వర్షాల తో పోటెత్తిన గంగమ్మ ధాటికి భక్తకోటి కాకవికలయింది. ప్రకృతి వికృత విలయతాండవమంటూ పత్రికలూ, రాజకీయ నాయకులూ విరుచుకుపడ్డారు. నిజంగా జరిగినదేమిటి? సహజసిద్ధమయిన నదీ పరీవాహప్రవాహానికి అడ్డుకట్టలేసినవదెవరు? హిమగిరి శృంగాలనడుమ జనావాసాల్ని నిర్మించినదెవరు? పురుషాహంకారానికి కినిసిన ప్రకృతి కన్నెర్ర చేస్తే జరిగే విపత్కర పరిణామలివే. ఉరికి పరిగెత్తే ఉన్మత్త మానస విహంగ భాగీరథీ ప్రవాహవేగాన్ని నిర్జించడం నిటలాక్షుడి వల్లనవుతుందేమో గానీ మనవమాత్రులమయిన మనమెంత. జనావాసాలు, హరివాసాలూ కలిసి సమూలంగా నాశనమయ్యాయి. వాతావరణాన్ని వేడెక్కించే కర్బనఉద్గారకాలు, దురాశతో,ధనాశతో గనుల్ని, గిరుల్ని సైతం ఆక్రమించుకునే మనుషులూ. ఒకటేమిటి. ఉత్తరభారతంలో గంగా మాత విలయ తాండవానికి లక్ష కారణాలు. బాగుపడ్డవాళ్ళు వ్యాపారులూ, దళారులూ, రాజకీయవేత్తలూ, దోపిడీదొంగలూ. వరద ఒరవడిలో (మట్టి)కొట్టుకుపోయినవాళ్లు సామాన్యులు. ప్రభుత్వం ఇప్పటికయినా కళ్ళు తెరిచి ఆత్మహత్యా సదృశమయిన ఈ ప్రకృతిని కొల్లకొట్టడం ఆపాలి. పర్యావరణాన్ని కలుషితం చెయ్యడం మానాలి. లేకుంటే ‘మానవ’ వినాశనాన్ని, 'మన'మే కొని తెచ్చుకున్నవాళ్ళమవుతాం. ఈ విషాదం జరిగి పదిహేను రోజులయినా అనాథప్రేతాలకు ముక్తి, బాధితులకు విముక్తి లేవు.

ఈ దేశంలో ఇలాటి ఉత్పాతాలు సంభవించినప్పుడు వారం రోజుల్లో పునరావాసం, నెలరోజుల్లో పునర్నిర్మాణం పూర్తిచేస్తారు. మన ఇంజనీర్లు, అధికారులూ ఈ శక్తియుక్తుల్ని ఆకళింపు చేసుకోవాలి. ఇక్కడ వుండే సంక్షోభ నివారణ, తదనంతర పునర్నిర్మాణ విధి విధానాల్ని అధ్యనం చెయ్యాలి. ఇది కూడా మనం మనదేశాని సేవ చెయ్యడమే . బాధితులకు సాయం చెయ్యడంతో పాటు మన వాళ్ళు ఈ విషయంలో కూడా ఆలోచన చేస్తారని ఆశిద్దాం.

ఈ నెల తెలుగు జ్యోతి వెలువడడం ఆలస్యమయింది. అనేక కారణాల్లో ముఖ్యమయినది తగినన్ని రచనలు సమయానికి లేకపోవడం. మీరందరూ ఈ విషయంలో సహకరించి మీ రచనల్ని మాకు పంపిస్తారని ఆశిస్తున్నాం. రచన మీరు చెయ్యండి. ప్రచురణ కోసం కావలసిన వన్నెచిన్నెలు మేమే అలదుకుంటాం. వ్రాసి, పంపిస్తారు కదూ.


భవదీయుడు - **దివాకర్ పేరి.**

విషయసూచిక

| | |
|---|---|
| మామాట | 3 |
| TFAS President’s Message | 5 |
| Scientists Greater than Einstein డా. గవరసాన | 5 |
| మెరపులు - వేమూరి వేంకట రామనాథం | 7 |
| నీతీ vs. నిజాయితీ - డా. చింతపల్లి గిరిజా శంకర్ | 11 |
| ప్రగతికి నూతన ఆవిష్కరణలే మార్గమా? డా. గవరసాన | 15 |
| ఆపద మొక్కులవాడా శ్రీమతి జొన్నలగడ్డ శ్యామల | 19 |
| ఫోను శ్యామలాదేవి దశిక | 20 |
| అమెరికాలో తెలుగు భాషా సాహిత్య సేవ | 23 |
| సత్సంకల్పం - రామదాసు మాధవి కృష్ణ | 31 |
| వినండి నా కథ - కొమరవోలు సరోజ | 34 |
| సినీ రంగ సాహితీ వనం - సాయిూ లక్ష్మి | 36 |

కవర్ పేజీ: భగవద్గీత –శ్రీ తురగా చలం

The articles published and the views expressed are those of the authors and not necessarily reflect the



Stephen R. Shapiro, MD



Lawrence S. Kluger, MD



Jeffrey S. Unger, MD



Surya P. Irakam MD
FACP, FACG



Robert S. Wiesen, MD

# Gastromed Healthcare, P.A.

Excellence in Gastroenterology

## PREVENTION & TREATMENT OF DIGESTIVE DISEASES:

- Abdominal Pain Evaluation
- Acid Reflux & Ulcer Treatment
- Liver Disease Treatment & Evaluating
- Colon Cancer Screening
- Gastrointestinal Bleeding Management
- Hemorrhoid & Fissure Treatment
- Irritable Bowel Syndrome
- Ulcerative Colitis & Crohn's Disease
- Gallstones & Gall Bladder Disease
- Pancreatic Diseases

**www.gastromedhealthcare.com**

**Gastromed@aol.com**

286 East Main Street, Somerville, NJ
(908) 231-1999

515 Church Street, Bound Brook, NJ
(732) 356-0420

203 Towne Center Dr., Hillsborough, NJ
(908) 359-1639

1140 Stelton Rd., Suite 101, Piscataway, NJ
(732) 339-8810



Dear Friends and Members,
I hope you are on your way to a good summer. NJ turns into a hub of fun and frolic during these months with various programs and festivals. On TFAS front we are getting ready to support a Musical Concert by legendary Music Director M.M. Keeravani on Saturday July 20, 2013. TFAS will be providing logistical support to NATS for this event. We look forward to all of you for coming out in full support to celebrate our summer picnic on Aug. 18, 2012 at Johnson Park, Piscataway, NJ. Please attend and enjoy the game s, the raffles, the food and the camaraderie. Please check our website for updates.We are starting our preparation fo r our next event, Deepavali Samabaralu and cultural com-petitions. Please check our web www.tfas.tnet for more details. Before I bid adieu, I would like to thank all the vo-lunteers, and supporters for all their unconditional help that they are rendering to our team. Sincerely, **Manju Bhargava, TFAS President**

---

## Scientists Greater than Einstein

Book Reviewed by **Dr. Gavarasana Satyanarayana**

*"Improving the human condition is one of the most sought after ideals." – Dr .Srinivasa K. Rao, Ph.D.*

This book about 'Scientists Greater than Einstein' appealed to me. Qualified as a doctor, I read the book, which revealed my ignorance about how scientists have prevented deaths in the world, more than the greatest scientist, Einstein. Out of the ten scientists, whose life stories are in the book, I knew only about five scientists. The book claims that 1.6 billion lives were saved (so far) due to the discoveries made by these ten scientists! Though the exact number of lives saved is a moot point, it is not important. The very fact that scientists have worked hard to find new ways to prevent death is a noble act.

As president of Lions Club, Pithapuram, I have administered oral solution of Vitamin A to school children to prevent blindness, years ago. I have seen Bitot's spots in children signifying Vitamin A deficiency. Pierre Bitot (1822-1888), a French physician, described these spots first and the prevention of Vitamin A deficiency took place on a large scale later by Dr. Al Somer in 1976. This fact signifies that discovery is not always followed by an application. Did I Reviewknow that Dr. Al Somer was responsible for widespread use of Vitamin A to prevent blindness worldwide? No. I learnt this fact by reading this book.

Eradication of Small Pox all over the world was achieved, thanks to Dr. Bill Foege. I had the benefit of seeing Small Pox patients, though the same cannot be said about the recent doctors. It was in 1956, I believe, that a young man by name G. Sai Gopal was commended to me to help write an essay on 'Prevention of Small Pox.' I took Sai Gopal to the Andhra Medical College Library to do the necessary research to write the paper on Small Pox. His paper was adjudged as the best paper! Sai Gopal became a cardiologist and later, a director of medical services for Andhra Pradesh. With this kind information, did I know about Foege? No. I read this book and realized what Dr. Foege did to prevent Small Pox worldwide.

Diarrhea is a common condition that afflicts children. I knew this as a medical student (sixty years ago) as my father-in-law was a pediatrician. In those days, no tests were performed to pinpoint the cause of diarrhea. Children with dehydration due to diarrhea were injected subcutaneously with normal saline in 1954. After I started my medical practice in Gollaprolu in 1973, I learnt that Oral Rehydration Solution was the way to go, to relieve dehydration in children. At that time, I did not know that Dr. David Nalin was responsible for introduction of Oral Rehydration Therapy (ORT).


DDT is a chemical used, to kill mosquitoes that transmit malaria. But I did not know that Paul Miller was responsible for the discovery of DDT. The story of Howard Florey is very interesting as he was the one that put Penicillin to clinical use, though Alexander Fleming discovered Penicillin by an accident. How important was Penicillin? When myriad anti-bacterial and anti-viral medicines are available worldwide now, importance of Penicillin may not be appreciated. I have seen in my village Gollaprolu, a man with chronic osteomyelitis, prior to the discovery of Penicillin and he was treated with cleaning and applying a bandage. A family member fell ill in 1945 with osteomyelitis, she was taken to Kakinada General Hospital for treatment and they have administered Penicillin!

Out of these ten scientists, only a few received Nobel Prize! Nobel Prize was awarded to Karl Landsteiner (Father of Transfusion Medicine) in 1930, to Fleming, Florey and Chain in 1945, to Paul Muller (for the discovery of DDT) in 1948, to John Enders (The Father of Modern vaccines) in 1954, and to Norman Borlaug (for Peace) in 1970.

One can learn from this book that pharmaceutical companies are interested in making money, but they are the vehicles of progress. This book also teaches about ethics and commercial practices in pharmaceutical industry. Read the story about the discovery of statins, Akiro Endo, and how he was denied a share in the profits of sale of statins.

I heartily recommend this book to anyone interested in science and discovery.

This book was written by Billy Woodward and abridged by Srinivasa K. Rao and Padmavathi Anaparthi. You can obtain a copy of this book by writing to Indian Institute of Biotechnology Pvt. Ltd., 607 The Landmark, Kapra, Hyderabad – 500 062, A.P., India. Email: book@iibt.in.


Make
every
moment
precious.
SONA
JEWELERS
GIA
TACORI
16, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www. sonajewelers.com

# మెఱపులు: ఆశ లేని ఆచరణ

వేమూరి వేంకట రామనాధం

తలచిన కార్యం సక్రమంగా ఫలవంతంగా నిర్వహించవలె నన్న ఉత్సాహం దీక్ష ఉండవలె నన్న సూక్తి యొక్క ప్రాముఖ్యం గాని, మానవ ప్రవర్తనలో వాటి కుండ వలసిన గుఱుతింపు గాని నేను ప్రత్యేకంగా వివరించ నక్కఱ లేదనుకుంటాను. కాని ఆ కార్యం కొనసాగించటంలో మన మనసులో చేలరేగే పట్టుదలను గూర్చిన కొన్ని లోతు అంగాలను సూక్షంగా చర్చించటం ఈ వ్యాసం యొక్క ఉద్దేశ్యం.

ఈ విషయానికి చెందిన అసమాన వివరణలు భగవద్గీతలో ఉన్నాయి-విరివిగా, ఎన్నో శ్లోకాలలో. గీతా పారాయణ చేసేవారికి ఇవి కొట్టిన పిండి వంటివే. నేను మఱల మఱల గీతా శ్లోకాల లోని విశేషాలను విపులంగా గమనిస్తూ, వాటిలోగల అగాధ భావ వల్లరిని మనసున కెక్కించకొన జూచే ప్రయత్నంలో నాకు కల్గిన ఆలోచనలు కొన్నింటిని ఈ వ్యాసంలో సమర్పిస్తున్నాను.

మొట్టమొదటనే ఒక షరా నినదిస్తాను. ఈ వ్యాసంలో నేను స్పృశించే గీతాభావాలను నలుగురకు తెలియజేయ గల సామర్థ్యం కాని పాండితి కాని నాకు కలదని నేను ఊహించటం లేదు. అయినా నా బోటి చదువరుని కూడా తటాలున ఆకర్షించే శక్తి, భావ-ఔన్నత్యం ఉన్న కొన్ని కొన్ని శ్లోకాలను చదువుతూ వుండగా నాకు తోచిన విషయాలను ఈ చిన్న వ్యాసంలో క్రోడీకరించ వలె నన్న ఉత్సాహంతో వ్రాస్తున్నాను. ఈ రచనకు కారణం నా ఉత్సాహం కాని, పాడిత్యం కాదని తిరిగి మనవి చేస్తున్నాను.

భగవద్గీత లోని శ్లోకాలలో గల లోతు భావాలను గుఱించిన చర్చలో ప్రప్రధముగా మనసులో ఉంచుకొన వలసిన విషయం ఒకటి ఉంది. అవి పల్కినది భగవదవతార మైన కృష్ణుడు. పల్కినది ఘోర యుద్ధరంగంలో. శ్రోత అర్జునుడు. సందర్భం: తన గాండీవం ప్రయోగించ వలసినది తన బంధుకోటి పైన, గురుగణం పైన, అని మనసు చెదరి యుద్ధ విముఖత్వం పైకొన్న అర్జునుని కార్యశూరుని జేసి రణరంగంలో వాని విధిని నొక్కి వక్కాణించడం. తేలుదొల్తగా, ధర్మ బద్ధమైన సంగ్రామం క్షత్రియ ధర్మమని, దానికి విముఖత్వం చూపటమే అనుచితమని హెచ్చరించి, మనస్సు చెదరిన ఫల్గుణునికి యుక్తమైన క్షత్రియ మార్గం బోధించడంతో కృష్ణుని ప్రవచనం మొదలయింది. తన ధనుర్బలం ప్రయోగిస్తున్నది వ్యక్తిగతంగా ఎదుట నున్న భీష్మ ద్రోణాది గురువర్యుల మీద, దుర్యోధనాది సహోదరుల మీద అయినా, తాను ఎదుర్కొంటున్నది అధర్మము నని ధర్మ సంరక్షణ కోసం తాను ఈ యుద్ధములో శక్తి మంతంగా పాల్గొన వలసి యుంటుందని, అదే ధర్మమని, పునః పునః అర్జునునికి నీతి బోధించాడు రధ సారధిగా కూర్చుండిన కృష్ణుడు.

ఆ బోధన క్రమంలో మానవ ప్రవర్తనలోని ఆంతర్యానికి చెందిన ఎన్నో విశిష్ట రహస్యాలు నినదించాడు కృష్ణుడు.

అన్నింటిలోను అతి ప్రధానమైనది, “నీ విధి నీవు నిర్వర్తించ వలెను, కాని ఫలం కోసం ఆశ పడవద్దు” అని. ఈ నీతి గీతా గ్రంధం లోతిరిగి తిరిగి నినదింప బడుతుంది. ఏలననగా, విచిత్ర భ్రమలకు లోనై స్వధర్మమైన ప్రవర్తన మార్గం తప్పి, ఫలితాల హెచ్చు తగ్గులలో మనస్సు గంటు పడటం మనం అనేక పరిస్థితులలో గమనిస్తూనే ఉన్నాము గదా. అందువలన సవ్యమైన మానవ ప్రవర్తన ఎలావుండ వలెనో గీతా గ్రంధంలో విస్తృతంగా చిత్రింప బడింది.

ఈ సందర్భంలో కొన్ని భిన్న పరిస్థితులను గమనించ వలసి యుంది. అన్నిటికన్నా ముఖ్యమైనది , ఫలం యెడ ఆశ లేదు గదాయని సత్ఫలితం, సంపూర్ణ ఫలితం కోసం ప్రయత్నం చేయకుండా ఏదో ఒక విధంగా పని అయిపోయిన దనిపించ కూడదు. ఫలితం ఎవరు అనుభవిస్తారు అన్న ప్రశ్నను మించిన దేమంటే, ఆ కార్యం ఫలవంతంగా నిర్వహించవలెను అన్న సూక్తి. ఫలితం ఎవరికి దక్కుతుంది అన్న ప్రశ్న ఆ కార్యం పూర్తిచేయటంలో ప్రధానం కానే కాదు. చేపట్టిన కార్యం-లేక చేతికి అప్పజెప్పి బడిన కార్యం-శక్తి మతంగా పూర్తిచేయాలి. ఇది మానవుని ప్రధాన విధి. ఫలం కల్గిన పిమ్మట మాత్రం, దాని అనుభవం గూర్చిన ప్రశ్న వస్తుంది. తానా విధిగా కార్యం నిర్వహించిన వ్యక్తి-ఆ కారణంగా –దాని కొఱకు తాపత్రయ పడకూడదు.




# LAW OFFICES OF JANETHA R. KANCHARLA

## SERVICES AVAILABLE

- Business Immigration
- Family Based Immigration
- Consular Processing
- Immigrant Visas
- Non-Immigrant Visas
- Naturalization

## IMMIGRATION SOLUTIONS THAT WORK FOR YOU.

The Law Offices of Janetha R. Kancharla is located in Herndon Virginia / Washington DC. Firm handles a variety of immigration matters, including employment and family based cases, as well as the areas of adjustment of status and naturalization.

The mission of the Law Offices of Janetha R. Kancharla is to continue to provide our clients with the highest level of personal and professional service for their Immigration needs. Please contact us to discuss any specific situation to see how we may be able to assist in reaching a resolution.

AILA



13800 COPPERMINE RD, SUITE # 177, HERNDON, VA 20171
PHONE: (703) 880-6409

EMAIL: JANETHA@JANETHALAW.COM

**WWW.JANETHALAW.COM**

మఱొక విధంగా చెప్పవలెనంటే, ఒక వ్యక్తికి ఏదైనా పని అప్ప జెప్ప బడి నప్పుడు-లేక ఒక పని తన చేతకుగా వచ్చి నప్పుడు, అది విజయవంతంగా నెరవేర్చటం అతని కనీస కర్తవ్యం. తనను నమ్మి ఆ పనిని తనకు అప్పగించిన వ్యక్తికి లేక సంఘానికి, తన శక్తి లోపం లేకుండా ఆ పని నిర్వహించవలసిన బాధ్యత, విధి తనకు ఉంది. గీత ఆదేశించే దేమిటంటే, ఆ కార్యం నిర్వహించటం ఫలితం తన స్వంతం అవుతుందన్న ఆశతో కాక, ఫలితం మీద తనకు ప్రత్యేక కాంక్ష లేని విధంగా వ్యక్తి ప్రవర్తించాలి, అని. అనగా, కాంక్ష నిజంగా మనసులో ఉబలాటం కనిపిస్తున్నా పైకి లేనట్లు నటించటం కాదు, చేస్తున్న పనిపై సంపూర్ణ శక్తి ధారపోసి దానిలో విజయం సాధించే ఉద్యమ కేంద్రీకరణ ఉండాలి. కాని ఆ పని ఫలించి నప్పుడు ఆ ఫలం గమనించి ఉబలాట పడటం కాని, దానిని తానే అనుభవించాలి యన్న భావం కాని ఉండరాదు. అది సంభవించడానికి కారణం తానూ ఆ పని నిర్వహించటమే గదా, అన్న గర్వ మనః ప్రకృతి కూడదు.

ఈ విధమైన మనస్థితి స్వంతం చేసికోనగల వానికి కార్య నిర్వహణ సందర్భంలో విజయ-అపజయాల రెంటి యెడ సమదృష్టి చెలరేగటం మొదలవుతుంది. దీని భావం కార్య నిర్వహణలో శ్రద్ధ అవసరం లేదని కాని, తన శ్రమకు ఫలితం కలిగినా సరే కలుగక పోయినా సరే యని కాని కాదు, అని మనం గుర్తించాలి. ప్రయోజనం కొఱకు చేసే పని కన్న ఒడిదుడుకులు లేని మనస్సుతో సలిపే పని ఉత్తమ శ్రేణి కి చెందుతుంది. ఈ సందర్భంలో గీతా వాక్యం ఒకటి ఉన్నది, అతి కఠినమైనది: కేవలం ప్రయోజనం కోసం పాటు పడేవారు "క్రుపణులు" అనగా "కుత్సితులు" అన్న "గాటు" పదంలో వర్ణింప బడ్డారు. (2-49 గీత శ్లోకంలో) మనసుకు అశాంతి, జీవన పథంలో ఒడుదుడుకులు కలిగించే "కోర్కె" పొంగే వారు ఈ తరగతికి చెందుతారు.

ఇది గీతా బోధలోని అతి ప్రధానాంశములలోఒకటి కావున ఈ విషయమై రెండు మూడు మాటలు ప్రత్యేకంగా సమర్పిస్తాను. ఉదయం లేచిన మొదలు రాత్రి నిదురించే వఱకు మానవుడు విధి నిర్వహణ కొఱకో, తన దైనిక సుఖ్యానికోసమో, కేవలం సరదాగానో, ఏదో ఒక పని చేస్తూనే ఉంటాడు. లేదా (లేక పైగా) ఏదో ఒక భావం మనస్సులో పెకులుతూనే ఉంటుంది. (ఏ తలపు మనసులో లేకుండా కూర్చుండ గలిగే మహాత్ములు ఎందరు ఉంటారు!) ఏ పని తలపెట్టినా , మొదలుపెట్టినా, దాని విజయ ప్రాప్తికోసం మానవునిలో తహ తహ ఉంటూనే యుంటుంది. ఈ వాంఛ సవ్యమా కాదా అన్న ప్రశ్నను మించి, తన పని తనకు తృప్తి కలిగే లాగా పూర్తి చేయాలనే కోర్కె-లేక ఉబలాటం-మానవునికి సహజమే గదా. ఈ సందర్భంలో గీతలో గల ఒక శ్లోకం (6-35) లోని సందేశం గమనిమచుదాం. మనసు అతి చంచలమైనది, నిగ్రహించుట సులభం కానిది. కాని అభ్యాసం వలన, వైరాగ్యం వలన, దానిని అదుపులో పెట్ట వచ్చును. అయితే ఇవి అంత సులభమైన ప్రవర్తన పరిస్థితులు కాదు. కాని నిరంతరం అదే ధ్యాసలో మనో నిగ్రహంకోసం నిర్మలమైన నిక్కమైన ప్రయత్నం చేస్తే, కాలక్రమాన బుద్ధి స్వచ్ఛమైన తలపులతో కట్టుబడి యుంటుంది. ఆ అదృష్ట – అనుభవం కోసం మానవుడు త్రికరణ శుద్ధిగా తపన చెందాలి.

భగవద్గీతలో మనం గ్రహించవలసిన ప్రవర్తన విషయాల చర్చ లెన్నో ఉన్నాయి. ఒక విశిష్ట సూచనను గమనిమచుదాం. ఇది ప్రతి యొక్కరికి అవసరము, శ్రేయస్కరము, అయిన సూచన. మానవునకు ఎన్నో సమయాలలో ఒక కార్యం చేయవలెనా వద్దా యన్న సంధిగ్ధత తటస్థిస్తుంది. మానవుడు తన జీవిత పథంలో ఎదురయిన వ్యవహారాలలో ముందడుగు వేయవలసిన అవసరం ఉంటుంది, వెనకంజ వేయకుండా. అయితే ఒక షరతు. దక్షతతో కార్య నిర్వహణ మంచిదే కాక అవసరం కూడా, కాని స్వలాభ చింతన లేకుండా. ఈ హెచ్చరిక గీతా శ్లోకాలలో మధ్య మధ్య వస్తూనే ఉంటుంది. కొన్ని ఉదాహరణలు చూడండి.

అధ్యాయం 2, శ్లోకం 48లో అపేక్ష వర్జించి, కార్యసిద్ధి యెడ సమాన దృష్టి పెంచుకొని, పనిచేయ వలెనని గీతా-ఆదేశం. అలాంటి దృష్టియే "యోగము" అనిపించుకుంటుందని కూడా చెప్పబడింది. 3-8లో ఆచరణ బహిష్కరణ కన్నా ఆచరణ ఉత్తమమని, మఱల 5-2లో ఇదే నీతి స్పష్టం చేయబడింది.

12వ అధ్యాయములో 12వ శ్లోకం స్ఫుటం చేస్తుంది: అభ్యాసం కన్నా, జ్ఞానం గొప్ప, జ్ఞానం కన్నా ధ్యానం గొప్ప, ధ్యానం కన్న కర్మఫల త్యాగం గొప్ప, ఆ త్యాగం వెనువెంటనే శాంతి లభ్యమవుతుంది అని. ఈ త్యాగం గూర్చి 18-5,6 శ్లోకాలలో మఱొక స్పష్ట సూచన ఉంది: యజ్ఞం, త్యాగం, తపస్సు వదలివేయ కూడదు, కాని ఫలాపేక్ష వర్జిస్తూ చేయాలి.

## Roopa Nampally

**Weichert Sales Associate**

Weichert, Realtors®

EQUAL HOUSING OPPORTUNITY
MULTIPLE LISTING SERVICE MLS
REALTOR



Your Local Neighborhood Specialist
Weichert Realtors
431 Route 18 East Brunswick, NJ 08816
732-547-7800 (Office)
732-397-9185 (Cell)
Website: www.roopanampally.net
E-Mail: nroopa@comcast.net
Fluent in Telugu and Hindi

SOLD
Weichert Realtors

# *Internal Medicine Group*

**Board Certified**

Dr. Arvind Doshi M.D.
Dr. Priti Mehta M.D.
Dr. Sujatha Muppala M.D.

Health is the only everlasting wealth. An ounce of Prevention is worth a pound of cure

- High Blood Pressure, Diabetes and High cholesterol are "Silent Killers" and tight control will prevent heart attacks and stroke
- Hospital affiliations with St. Peter Hospital, JFK Medical Center and Princeton Hospital
- Learn the Secrets of Nutrition to achieve desired Weight Loss
- Learn about all the Cardiovascular risk factors responsible for clogging the arteries

**Office Hours:**
Monday – Friday : 9.00 AM to 5.00 PM
Saturday : 9.00 AM to 2.00 PM

5 Stanworth Road
Kendall Park, NJ 08824
Phone: (732) 297-2343

906 Oak Tree Road, Suite K
South Plainfield, NJ 07080
Phone: (908) 822-2277

ఈ విషయం 18-11లో మఱింత విశదంగా వ్యక్తం చేయబడింది: కర్మ(అనగా పనిచేయటం) పూర్తిగా వదలిపేయటం జీవికి శక్యం కాదు, కాని కర్మ వలని ఫలం వదలిపేయటం దానితో సమాన మైన చర్యయే. ఈ వ్యాసంలో తప్పకుండా ఉపయోగించ వలసి వచ్చిన ఎన్నో సంస్కృత శబ్దాల యొక్క నిశ్చిత –అర్థం పాఠకులు జాగ్రత్తగా గ్రహించవలసి యుంటుందని నివేదిస్తున్నాను.


చివరికొక మాట: భగవద్గీతలో చర్చించ వలసిన, అర్థం చేసికొనవలసిన, ఆచరణలో పెట్టవలసిన, విషయాలెన్నో ఉన్నాయి. ఈ వ్యాసంలో ప్రధానంగా మనుష్యుని కర్తవ్యం గూర్చిన కొన్ని అంశాలు మాత్రం చర్చించ బడినాయి-ప్రధానంగా నిష్కామ కర్మను గుఱించి. వ్యాస సమాపనలో నాదొక మనవి. ఏండ్ల తరబడి నేను వ్రాసే "మెఱపులు" లో ప్రధానంగా సాంఘిక, సారస్వత, రాజకీయ విషయాలు కథా వస్తువులని పాఠక మహాశయులకు ఎఱుకయే. ఈ వ్యాసంలో నా తలకు మించిన విషయం మీద నాలుగు ముక్కలు వ్రాయవలెనన్న కుతుఊహలం కలిగి నాకు అలవి యైన విధంగా గీతా సంబంధమైన విషయాలు గిలికాను. ఎఱిగి పూనిన ఈ ధైర్యానికి క్షమార్హుడనని నివేదిస్తున్నాను.

## నీతి vs. నిజాయితీ

డా. చింతపల్లి గిరిజా శంకర్

గణేష్ కుమార్ చాలా తెలివైన చురుకైన యువకుడు. అతను ఢిల్లీ లో చదువుకుని, MBA చేసి పెద్ద పెద్ద కంపెనీల్లో Vice President గా పని చేశాడు. వోల్టాస్ కి, లార్సెన్ అండ్ టుబ్రో కి, టాటా కి, అపోలో కార్పొరేషన్ కీ ఇలాంటి చాలా కంపెనీలకి పెద్ద హోదాల్లో పంజేశాడు. తనకి సుమారు 35యేళ్ళప్పుడు వాళ్ళ కంపెనీ అతన్ని అమెరికాకి పంపించింది, యిక్కడ బ్రాంచెస్ కి ఎడ్మినిస్ట్రేటర్ గా. భార్య, ఇద్దరు పిల్లలూ. భారత ప్రభుత్వం గర్వపడేలాగా ఒకమ్మాయి, ఒకబ్బాయి. అంతే. బొంబాయి నుంచి షికాగో వచ్చారు ముందు. బొంబాయిలో వున్నప్పుడు వాళ్ళు జుహు బీచ్ లో కాలనీ లో వుండేవారు. చాలా ఖరీదైన ఇల్లు, కారు, నౌకర్లు, చాకర్లూ. వాళ్ళింటిదగ్గిర చాలామంది సినిమా స్టార్లు గూడా వుండేవారు. తరచూ అక్కడ సినిమా షూటింగులు జరుగుతూండేవి. అతని పిల్లలు ఆషా, రమేష్ లకి, భార్య ఉషాకి సినిమా వాళ్ళతో పరిచయమేర్పడింది. పిల్లలు అప్పుడు 7-8 యేళ్ళవాళ్ళుకాబట్టి వాళ్ళకి పెద్ద తేడా తెలియలేదు బొంబాయినించి షికాగో వచ్చినప్పుడు. కొత్తదేశం కొత్త కల్చర్ తో అలవాటుపడ్డంలో కొంత టైము గడిచిపోయింది. ఉషాకి మాత్రం ఇక్కడ అన్నిపనులూ తనే చేసుకోవడం కొంచెం కష్టమనిపించింది. గణేష్ కి గూడా నౌకర్లూ వంటవాళ్ళూ, ఆఫీసులో సలాములుకొట్టేవాళ్ళు లేకపోవడం కొంచం కష్టంగానే వుండేది. ఒచ్చిన కొన్ని నెలలకి షికాగో చలికి, కొంచం బాధ మొదలయ్యింది, గణేష్ కీ ఉషా కీ. ఆ వింటర్ బ్లూస్ కి మళ్ళీ బొంబాయి రోజులు గుర్తుకు రావడం మొదలయ్యింది. బొంబాయి స్నేహితుల్ని గుర్తుకుతెచ్చుకొని బెంగపట్టం మొదలయింది. ఇంకా ఇండియా లో వున్న దర్పం, గౌరవం (అందరూ లేచి నుంచోటం, సలాములు కొట్టడం) కొంత మిస్ అవడం మొదలెట్టాడు గణేష్. ఉషాకి గూడా అన్ని పనులూ తనే చేసుకోవడం, వంటమనిషిలేకపోవడం, ముఖ్యంగా తన సినిమా ఫ్రెండ్స్ లేకపోవడం కష్టమనిపించింది. 3 సంవత్సరాలు ఇక్కడున్న తరవాత మళ్ళీ బొంబాయి వెళ్ళే అవకాశమొచ్చింది వాళ్ళకి. అప్పటికి ఆషాకి 11, రమేష్ కి 10. మళ్ళీ పోలోమని బొంబాయి వెళ్ళారు, సంతోషంగానే. గణేష్ మాత్రం చాలా ఆనందంగా వున్నాడు తన పాత జాబ్ తనకొచ్చిందుకు. మళ్ళీ పెద్ద ఇల్లు, కారూ, నౌకర్లు, చాకర్లు. ఉషా గూడా చాలా సంబరపడింది పాత స్నేహుతులని కలుసుకున్నందుకు, ఇంటిపనికీ వంటపనికీ మనుషుల్ని పెట్టుకున్నందుకూ. పాష్ ఏరియాలో నివాసం, పెద్దయిల్లు, చుట్టాలూ పక్కాలూ, పెద్దకారూ, మళ్ళీ సినిమా స్టార్స్ తో బుజాలు రాసుకు తిరగడం... ఇవన్నీ ఉషాకీ, ఆషాకి బాగా నచ్చాయి. గణేష్ పరమానందంగా వున్నాడు.

ఒక్క రమేష్ కే బొంబాయి నచ్చలేదు. వాడు అమెరికాలోనే స్కూల్ ప్రారంభించాడేమో, వాడి ఫ్రెండ్స్ అంతా షికాగోలోనే వున్నారు. హిందీ రాదు. బొంబాయి స్కూల్ నచ్చలేదు



**Raja Kanukollu**
**Broker Associate**

**Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?**

**Put experience to your advantage….. Call Raja!**

***Fluent in Hindi, Telugu and Tamil!!***

Call Raja for a ***FREE*** Market Analysis….just 20 minutes of your time!

Century 21
Real Estate for Your World

**John Anthony Agency**
**1815 Oak Tree Road**
**Edison, NJ 08820**

**Office: (732) 906-2300, x13**
**Cell: (732) 762-1076**
**rajaedison@hotmail.com**

***Meet Rajagopal Kanukollu……….***

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

ESTHETIC
DENTAL CARE
COMPLETE ORAL HEALTH SOLUTIONS

**Rajeev K. Upadya, DMD**
**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Designing the smile of your life… TO LAST A LIFETIME***

అందుకని సత్యాగ్రహం మొదలెట్టాడు ... అన్నం మానెయ్యడం ఇల్లంటివి. అయినా మెజారిటీ ఇంట్లో వాళ్ళదే. అమ్మా, నాన్న, ఆషా తనకి విరుద్ధం. అందుకని వాడే సర్దుకోవాల్సివచ్చింది. మనసులో అనుకున్నాడు, తనెలాగైనా కాలేజీ కి అమెరికా వచ్చేయాలని.

ఒకరోజు గణేష్ ఒక ఫ్రెండింట్లో పార్టీ కి వెళ్ళాడు, అంధేరీ లో. శనివారం రాత్రి. మర్నాడాదివారం, శలవ. పార్టీ బాగా జరిగింది బాగా పొద్దుపోయింది. అర్ధరాత్రి డ్రైవ్ చేసుకుంటూ వస్తున్నాడు, గణేష్. ఇంతలో హఠాత్తుగా, వెనక పోలీస్ కార్ సైరెన్ వినపడింది. ముందేదో ఆంబులెన్స్ అని సరిపుచ్చుకున్నాడు గానీ, ఆ కార్ సైరెన్ తన్నేవెంబడించిందని తెలుసుకొని పక్కన ఆపాడు. కార్లో సి బుక్ లేదు. తనజేబులో డ్రైవింగ్ లైసెన్స్ లేదు. అందులో పార్టీలో కొంచెమెక్కువేతాగాడు. ఎందుకనవసరంగా వీడితో గోల? తీగె లాగితే డొంకంతా కదులుతుంది. భారతప్రభుత్వం పోలీసులకెక్కువ జీతాలివ్వదుకదా. గణేష్ తన పూర్వానుభంతో ఇటువంటివాటిల్లో బాగా ఆరితేరాడు. వాడొచ్చి పేరూ, వూరూ, అడ్రెస్సూ తీసుకొని లైసెన్స్ లేదని కొంచెం చిరాకుపడుతూంటే, గణేష్ జేబులోంచి కొంత డబ్బు తీసి వాడి చేతిలో పెట్టాడు. లెఖ్ఖపెట్టలేదు. వంద రూపాయల నోట్లని వాడు కనిపెట్టాడు. వాడు నవ్వుతూ, "సంభల్కే చల్నా సాబ్" అని వెళ్ళిపోయాడు. బ్రతుకు జీవుడా అని గణేష్ ఇంటికెళ్ళాడు. అందరూ నిద్రపోతున్నారు. తనుగూడా చడీ చప్పుడూ లేకుండా మంచమెక్కి హాయిగా నిద్రపోయాడు.

మర్నాడు పొద్దున్న టైము ఎనిమిదిన్నరయింది. తనింకా నిద్ర పూర్తిగా లేవలేదు. (ఉమ్మగిల్లుతున్నాడు, వాడెవడో చెప్పి నట్టు) తలుపుతట్టారెవరో. ఇంతపొద్దున్నే ఆదివారం ఎవరొస్తారబ్బా ఆవలిస్తూ, బద్ధకంగా వెళ్ళి తలుపుతీస్తే..వాడే! రాత్రి తనని ఆపిన పోలీసు! గణేష్ గుండెల్లో రైళ్ళు పరిగెత్తాయి. మెలుకువ పూర్తిగా వచ్చింది. ఆవలింతలు పోయాయి. గుండెల్లో రైళ్ళతోపాటు, మెద డులో ఆలోచనలుగూడా పరిగెత్తడం మొదలయ్యింది. "ఇండియా మారిపోయిందేమో? లంచం ఇప్పు డు నేరమేమో? లేకపోతే, లంచం తీసుకొని, దాన్ని ఖాతరుచేయకుండా మళ్ళీ తన్ని అరెస్ట్ చేయడానికి వచ్చాడేమో యీ సన్యాసి? “అని పరిపరివిధాలుగా ఆలోచిస్తున్నాడు, గణేష్.

అడిగాడు వాణ్ణి, "ఏంపనని"

వాడు జేబులో చెయ్యిపెట్టాడు. గణేష్ భయపడ్డాడు, సంకెళ్ళు తీస్తున్నాడేమోనని. రాత్రి తనిచ్చిన డబ్బుకట్ట బయటికి తీశాడు. అందులో అయిదువందలు లెక్కబెట్టి తనకి తిరిగిచ్చాడు, వాడు. తను వాడివంక ప్రశ్నార్ధకంగా(రుగా) చూస్తున్నాడు. వాడు, హిందీలో, " మీరు నాకు రాత్రి వెయ్యి రూపాయలిచ్చారు. అది టూ మచ్ ("బహుత్ జ్యాదా హై") అందుకని కేవలం 500 మాత్రం తీసుకొని మిగిలిన 500 మీకిస్తున్నాను" అని సలాం కొట్టి వాడు చకచకా వెళ్ళిపోయాడు. కొన్ని క్షణాలు గణేష్ ఖిన్నుడై అలాగే నిలబడ్డాడు, చేష్టలు దక్కి. తేరుకున్నాక, గుటకమింగి, మళ్ళీ లోకంలో పడ్డాడు గణేష్. "ఏమిటీ ఈ విపరీతం? క్రైముకింతని లంచం తీసుకోవటంలోగూడా రేట్లా? పైగా ఎక్కువ ఇచ్చావని ఇల్లు వెతుక్కుంటూ వచ్చి తిరిగివ్వడమా? రామరాజ్యమంటే ఇదేనా? లంచం తీసుకెనేవాళ్ళో గూడా ఇంత దొరతనమా?

ఎవరండీ భారతదేశం లో నిజాయితీ లేదన్న గాడిద (నీతి లేకపోయినా?)

గణేష్ మళ్ళీ పడుకుందామనుకున్నాడు గానీ, నిద్రపట్టలేదు.









బుజ్జాయి కార్టూన్లు - ఇంటర్ నెట్ నుంచి (బుజ్జాయి గారికి కృతజ్ఞతలతో)

# KRISHNA TOURS & TRAVELS

*Latest Models for Comfort & Convenience*
*Manish Parikh*

**908-420-1784**

www.manishtaxiandlimo.com

*Safe and courteous drivers with over 10 years experience*

*All major credit cards accepted*



- Airport Services to JFK, Newark, Laguardia Philadelphia and other airports
- Casino Trips to Atlantic City, NJ, Foxwoods and Mohegans, CT
- US and Canada sight seeing Tour Packages (includes Washington D.C., Hershey Park, PA. New York City, Niagara Falls etc)
- Weddings, Sweet 16, Social and Bachelor Parties group transportation.

www.manishtaxiandlimo.com
manish@manishtaxiandlimo.com






# KRISHNA TOURS & TRAVELS

*Latest Models for Comfort & Convenience*

***Manish Parikh***

**908-420-1784**



ALL AIRPORTS AND CASINO TRIPS
SIGHT SEEING TOUR PACKAGE
FOR NEW YORK, WASHINGTON D.C.
NIAGARA FALLS
AND MANY OTHER DESTINATIONS
NEW YORK NIGHT LIFE
SWEET 16 & GIRLS/LADIES NIGHT OUT
SOCIAL & BACHELOR PARTIES

www.manishtaxiandlimo.com manish@manishtaxiandlimo.com

*Safe and courteous drivers with over 10 years experience*

# ప్రగతికి నూతన ఆవిష్కరణలే మార్గమా?

**డాక్టరు గవరసాన సత్యనారాయణ**

"Discontent is the first necessity of progress." - Thomas A. Edison

భారతదేశములో బీదరికం ఉంది. చదువులో వెనుకబడి ఉన్నాము. ఉద్యోగాలు లేక యువత నిరుద్యోగీలుగా చెలామణి అవుతున్నారు. ఉండటానికి తగిన వసతి లేక 'స్లమ్స్' లో నివసిస్తున్నాము. 'మానవాభివృద్ధి ఇండెక్స్' ప్రకారం భారత దేశము దుస్తితిలో ఉంది. ఈ దుస్థితి నుండి ఎప్పటికైనా బయట పడగలమా? దేశానికి స్వతంత్రం వచ్చి 66 సంవత్సరాలు గడచినా బీదప్రజల పరిస్థితి మెరుగుపడలేదు. నూతన విషయాలను కనుగొనుట అన్నది ఒక మార్గమా? 'ఉన్నదానితో తృప్తి పడుట' ను బీదప్రజలు కోరుకుంటున్నారా? భారతప్రభుత్వం 'నాలెడ్జ్ కమిషను' ను ఏర్పాటు చేసింది. భారతదేశాన్ని శాస్త్రీయజ్ఞానం గల సంఘముగా మార్చాలని 'నాలెడ్జ్ కమిషన్' ను ఏర్పాటు చేసారు. 'నాలెడ్జ్ కమిషను' వారు 300 రికమండేషన్లను, మూడున్నర సంవత్సరాలు కష్టపడి, ప్రభుత్వము ముందు ఉంచారు. 2008 సంవత్సరంలో 'అంట్రీప్రెన్యూర్ షిప్ ఇన్ ఇండియా' అన్న పరిశోధనా పత్రాన్ని విడుదల చేసారు. కష్టమైనా, నష్టమైనా వ్యాపారం చేసేవానిని "అంట్రీప్రెన్యూర్" అందాము. కొత్త ఆవిష్కరణలను వ్యాపారదృష్టితో ప్రజలముందు ఉంచటమే 'అంట్రీ ప్రెన్యూర్ షిప్.'

ఏదైనా కొత్తది కనిపెట్టాలి అన్న తపనే నూతన ఆవిష్కరణ (జiscovery)కు మార్గము. "కొత్త ఆవిష్కరణలను అమ్మగలగాలి. అమ్మగలిగితే కొత్త ఆవిష్కరణను ప్రజలు ఆమోదిస్తారు. అమ్మలేని ఆవిష్కరణను నేను కనిపెట్టను" అని ఎడిషను మహాశయుడు సెలవిచ్చాడు. సైన్సు అండ్ టెక్నాలజీ డిపార్టుమెంటు వారి ఆధ్వర్యములో 'నేషనల్ ఇన్నవేషన్ ఫౌండేషను' ఏర్పాటు జరిగింది. ఏదైనా కొత్త విషయాన్ని కనిపెట్టినపుడు 'పేటెంట్ ' కోసం దరఖాస్తు చెస్తారు. 1998 సంవత్సరము నుండి 31 జనవరి 2013 తేదీవరకు, అంటే 15 సంవత్సరాలలో, భారతదేశములో 556 పేటంట్లు ఇచ్చారు. అమెరికాలో, ఒక్క సంవత్సరంలో, 2011 సంవత్సరములో 5,03,582 పేటంట్లు ఇచ్చారు. దీనిని బట్టి భారతదేశము పేటంట్లు ఇవ్వటములో ఎంత వెనుకబడి ఉందో తెలుస్తోంది. కొత్త విషయాలను కనిపెట్టగలిగే తెలివైనవారు భారతదేశములో లేరా? **మార్గదర్శకులెవ్వరు?**

తెలివైనవారు భారతదేశములో మెండుగా ఉన్నారు. వారికి తగిన ప్రోత్సాహం లేక 'ఆంట్రప్రూన్స్' గా నిలబడలేక పోతున్నారు. తల్లిదండ్రులు, స్నేహితులు, బంధువులు, బ్యాంకులు ఆర్థిక సహకారాన్ని అందించాలి. ప్రభుత్వము కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించాలి. పూర్వం వృత్తిపరంగా కులాలు ఏర్పాటైనపుడు, పిల్లలు తమ తండ్రుల దగ్గర పనిచేసి (ఈనాటి పరిభాషలో 'ఇంటర్న్ షిప్'), ఆయా వృత్తులలో మెలుకువలు నేర్చుకుని, అవసరమైన చోట కొత్త పద్ధతులను చేపట్టేవారు. నేటితరంవారు వైద్యవిద్యలో హవుసు సర్జన్ గా , న్యాయవాదవృత్తిలో జూనియర్ గా, ఛార్టర్డ్ అకౌంటెంట్ దగ్గర అసిస్టెంట్ గా పనిచేసి, వృత్తులలో మెలుకువలు తెలుసుకుంటున్నారు. చదువుకునే సమయంలో నేర్చుకున్న విషయాలను పనిలో ఎలా ప్రవేశపెట్టాలో తెలియక చాలామంది ఇంజనీరింగ్ చదువుకున్నవారికి ఉద్యోగాలు లభించుటలేదు. వందమంది ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తే, అందులో 17 మందికే ఉద్యోగంలో మెలుకువలు తెలిసాయి. వారికే ఉద్యోగాలు (కేంపస్ రిక్రూట్ మెంట్) లభిస్తున్నాయి. తల్లిదండ్రులు తమ పిల్లలు కలెక్టరు కావాలనో, డాక్టరు లేక ఇంజనీరు కావాలనో కోరుకుంటున్నారు కాని వారి పిల్లలు "అంట్రీప్రెన్యూర్" లు గా పెరగాలని కోరుకోవటం లేదు.

కొత్త విషయాలను కనిపెట్టాలి అంటే ప్రాథమిక విజ్యానశాస్త్రము (బేసిక్ సైన్స్)లో పరిశోధన చెయ్యాలి. ప్రతి ఇంజనీరింగ్ కాలేజిలో "అంట్రీప్రెన్యూర్ షిప్ " పై కోర్సులు ఇచ్చే విభాగము ఉండాలి. మన ఇంజనీరింగ్ కాలేజిలు 'హైటెక్ కూలీలను' తయారుచేసి విదేశాలకు' ఇంజనీరింగ్ సర్టిఫికేట్' ను ఇచ్చి పంపిస్తున్నారు. కొత్తవిషయాలను కనిపెట్టి భారతదేశానికి పేరుతేవాలని, ఇటు విద్యార్థులు, అటు తల్లిదండ్రులు కోరుకోవటము లేదు. పిల్లలు హెచ్చుజీతాలు లభించే ఉద్యోగాల కోసం, దేశము వదలి విదేశాలకు పోతున్నారు. లక్షల కొలది మదుపు

# SUBRAHMANYAM GANTI

## M.D., F.A.A.P

*Kind and gentle care for your child*

**Board Certified in Pediatrics**

Limited to infants, children and adolescents

***906 Oak Tree Road***
***Suite E***
***South Plainfield, NJ 07080***
(908) 822-1181

*OPEN – Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, St. Peters & Robert Wood Johnson Hospitals*

పెట్టి మెడికల్ కాలేజీలలో, ఇంజనీరింగ్ కాలేజీలలో సీట్లను కొం టున్నారు. వారు పెట్టిన పెట్టుబడికి తగిన జీతం ఇచ్చే ఉద్యోగాల కోసం డాక్టర్లు, ఇంజనీర్లు, వెదుకుటలో తప్పులేదు. ఈవిషయా న్ని ప్రభుత్వము పరిగణనలోనికి తీసుకుని, పరిశోధన చేసేవారికి జీతాలను పెంచాలి. నూతన ఆవిష్కరణలు చేయని ప్రైవేటు మెడి కల్, ఇంజనీరింగ్ కాలేజీలను మూసివేయాలి.

**పేటెంట్లు:** భారత ప్రభుత్వము వారు 'ఆఫీసు ఆఫ్ ది కంట్రోలర్ జనరల్ అఫ్ పేటెంట్స్, డిజైన్ అండ్ ట్రేడ్ మార్క్స్ (CGPజTM )' అనే సంస్థ క్రింద పేటెంట్స్ ఇస్తారు. ఎవరైనా కొత్త విషయాన్ని లేదా డిజైన్ ను కనుగొనినపుడు, పేటెంటు అప్లికేషనును ***సి.జి. పి.డి.టి.ఎం.*** వారికి సమర్పిస్తారు. పేటెంటును సంపాదించిన తరు వాత, దాన్ని ఉపయోగించే పరిశ్రమకు అమ్ముతారు. రోగులకు ఉపయోగపడే పేటెంట్స్, కొంతమంది తమ పేటెంట్స్ ఉచితంగా ఇచ్చి ప్రజలకు సేవ చేస్తున్నారు.

**ప్రగతిమార్గం** : భారతదేశం అగ్రరాజ్యముగా రూపొందాలి అంటే, నూతన ఆవిష్కరణలు అవసరం. నూతన ఆవిష్కరణలతో కొత్త పరిశ్రమలను 'ఆంట్రిప్రూనార్లు' స్థాపిస్తారు. కొత్త ఆవిష్కరణలవల్ల వస్తువుల విలువ పెరుగుతుంది. దీనినే 'వేల్యూ ఎడిషన్' అంటారు. 'వేల్యు ఎడిషన్' చేయని వస్తువులను ఎగుమతికి అను మతించరాదు. ప్రస్తుతము ముడి ఇనుపరాయి, ముడి పత్తిని 'వేల్యు ఎడిషన్' చేయకుండా ఎగు మతి చేస్తున్నాము. టెక్స్ టైల్ కమిషనర్ ఎ. బి. జోషి, 2012-13 సంవత్సరములో, 80 లక్షల బేళ్ళు (ఒక్క బేలు బరువు 170 కిలోలు) పత్తి ఎగుమతి అవుతుందని చెప్పారు. ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు బార్ క్లే వారి అంచనా ప్రకారం మార్చి 31, 2013 నాటికి ఒక కోటి, 73 లక్షల టన్నుల ముడి ఇనుము (iron ore) ఎగుమతి అవుతుంది. పత్తిని అందమైన బట్టలుగా రూపొందించి ఎగుమతి చేస్తే అధికధర లభి స్తుంది, అలాగునే ముడి ఇనుముకి బదులు ఉక్కును ఎగుమతి చేస్తే, వేల్యూ ఎడిషన్ చేసినట్లు లెక్క. పల్లెల్లో ఉత్పత్తి అయ్యే వస్తువులకు 'వేల్యూ ఎడిషన్' ఎలా చేయాలి అన్నది ఆయా ప్రాంత ఇంజనీరింగ్ కాలేజీలలో పరిశోధన చేయాలి. కౌన్సిల్ ఆఫ్ సైన్ టిఫిక్ అండ్ ఇండస్ ట్రియల్ (CS R) వారు ఏర్పాటుచేసిన సంస్థలలో 'వేల్యూ ఎడిషన్' విభాగాలను ఏర్పాటుచేయాలి. ఏ దేశ మైనా ప్రగతి సాధించి అంటే, నూతన ఆవిష్కరణలే మూలం అని గ్రహించాలి. ***సొసైటీ ఫర్ రిసెర్చ్ అండ్ ఇనిషి ఏటివ్స్ ఫర్ సుస్టేయినబల్ టెక్నా లజీస్ అండ్ ఇనస్ టిట్యూషన్స్*** (SR ST ) వారు పల్లెలో చేస్తున్న పరిశోధనలను వెలుగులోనికి తీసుకుని వస్తున్నారు. ఏదేశమైనా అభివృద్ధి పథంలో సాగాలి అంటే నూత న ఆవిష్కరణలు అవసరము. బుద్ధిబలంతో పాటు, తగిన వాతావ రణము, ఆర్ధిక వనరులు, ప్రభుత్వ ప్రోత్సాహం అవసరము.

**"రాబోయే శతాబ్దము భారతదేశానికి చెందుతుంది. మేధావుల స్వర్గము గా, ధనిక దేశముగా పేరుతెచ్చుకుని, గత వెయ్యి సంవత్సరాల క్రితం ఉన్న పేరును తెచ్చుకుని, ఉన్నత స్థితిని సాధిస్తుంది. "**

**డాక్టర్ ఆర్. ఎ. మషేల్కర్**

***References:***


1. http://www.brainyquote.com/quotes/authors/t/thomas_a_edison.html#HqwrUp2b5sXIWiuq.99
2. http://knowledgecommission.gov.in/downloads/documents/NKC_Entrepreneurship.pdf
3. http://en.wikipedia.org/wiki/List_of_countries_by_Human_Development_Index
4. http://www.nif.org.in/projects/ipr/search_result.php?page=1&ipp=10
5. Most engineering graduates lack in skills: Study. http://www.indianexpress.com/news/most-engineering-graduates-lack-in-skills-study/1038170/
6. Claire Melamed. What do poor people want?
7. http://www.guardian.co.uk/global-development/poverty-matters/2011/mar/17/what-poor-people-want
8. http://siteresources.worldbank.org/INTPOVERTY/Resources/335642-1124115102975/1555199-124115201387/voptelugu.pdf
9. Society for Research and Initiatives for Sustainable Technologies and Institutions.
10. http://www.sristi.org/cms/shodh_yatra1
11. http://en.wikipedia.org/wiki/Indian_Patent_Office


"A"lways "B"e "C"ool.
"D" on't have "E" go with "F" riends n Family.
"G" iveup "H" urting "I" ndividuals.
"J" ust "K" eep "L" oving "M" ankind.
"N" ever "O" mit "P" rayers.
"Q" uietly "R" emember God.
"S" peak "T" ruth.
"U" se "V" alid "W" ords.
"X" press "Y" our "Z" eal.


తెలుగు జ్యోతి ప్రకటనదారులను ప్రోత్సహించండి ! ఆర్థిక పరిపుష్టి కి సహకరించండి !!



# *Would you like to straighten your smile?*

## 5 Reasons why braces at our orthodontic practice is right for you

- ***Ask Friends and Neighbors who they use or who they've heard is the best.***
  We've earned our reputation in the community with over 25 years of more than satisfied parents and patients. We're confident that when you ask... our name will be the one they mention.
- ***The Atmosphere is one that your child likes and you like.***
  Ours is a friendly, family atmosphere (Check us out...Anytime)
- ***The Doctor always communicates with the patient and parent.***
  You always receive clear, consistent and understandable communication ... Every Visit!
- ***Your needs are considered when scheduling and rescheduling appointments.***
  We're open 5 days a week, and we have early AM (7am) and evening hours (until 9:00 p.m.) available weekly to accommodate your child's after school activities and/or your hectic schedule.
- ***You receive assistance with insurance and payment plans.***
  We offer in-house interest free budget plans and we can charge your credit card, debit card or flex card monthly for your convenience. We also participate with Care Credit.

We Are In-Network providers with: GUARDIAN, UNITED CONCORDIA, Horizon, MetLife, Aetna, CIGNA
and many more

Sterritt, D'Avanzo, Vives
RARITAN VALLEY
Orthodontics

Somerville/Bridgewater
Branchburg
901 U.S. Hwy 202
Raritan, NJ 08869
908-231-1860
**www.fivestarorthodontics.com**

# $500 off Orthodontic Treatment

Must present this ad at consultation. Not valid with any other offer or prior services.
offer expires July 31, 2011

# ఆపద మొక్కులవాడా గోవిందా ! గోవిందా !

**శ్రీమతి జొన్నలగడ్డ శ్యామల**

"వరాలు"! అంటూ శ్రీమతిని కేకేశాడు కృష్ణమూర్తి. "ఆ వస్తున్నా" అంటూనే "మీకెన్నిసార్లు చెప్పాలి. వరలక్ష్మి అని పూర్తి గా పిలవండి లేకపోతే "లక్ష్మి" అని పిలవండి. అంతేగాని వరాలు, సవరాలు అని పిలవకండి" అని విసుక్కుంది వరలక్ష్మి. "సర్లేవోయి, అసలు మాట చెప్పనీయవు కదా. నాకు అసిస్టెంట్ మానేజర్ గా ప్రమోషనిచ్చి విజయవాడకు ట్రాన్స్ఫర్ చేసారు". "ఆ ప్రమోషను నిజంగా ఏడుకొండల వాడే కరుణించాడు. ప్రమోషన్ రాగానే వెంక టేశ్వర స్వామికి వూళ్ళో వున్న గుళ్ళోనే మీ చేత తలనీలా లిప్పిస్తానని ఎప్పుడో మొక్కుకున్నా. రేపు పంచమి. తిధి కూడా బాగుంది. ఉదయమే స్నానం చేసి వెళ్ళి తలనీలాలిచ్చిరండి. నే నూ వెనకాలే వచ్చి అర్చన చేయిస్తా" అంది వరలక్ష్మి. కృష్ణమూర్తి గుండె గుభేలు మంది. వేరే మొక్కు మొక్కు కోవచ్చు కదా. తలనీలాలే మొక్కుకోవాలా? ఇక్కడ సెండాఫ్ పార్టీ, రేపావూళ్ళో వెల్ కమ్ పార్టీలకు గుండుతో వెళ్ళాలి. నా గుండా వతారం ఫోటోల్లో శాశ్వతంగా వుండిపోతుంది. వాపోయాడు కృష్ణమూర్తి. "తప్పండీ. మొక్కు గురించి అలా మాట్లాడితే అప రాధం" అంటూ చెంపలు వాయించుకుని ఆపద మొక్కుల వాడికి తలనీలాలంటే నే ప్రీతి. జుట్టుకేం భాగ్యం. నాలుగు రోజుల్లో దుబ్బలా పెరగదూ అంతగా అయితే టోపీ కొనుక్కోండి. ఏడుకొండల వాడికన్నా ఎక్కువా? అంది వరలక్ష్మి. కృష్ణమూర్తి వెంకటేశుడి మీద భక్తి చేతకాదు భయం చేత మరి కిక్కురు మనలేదు.

**వెంకట రమణకు గతం కళ్ళ ముందు గిర్రున తిరిగింది.**

"అన్నయ్యా! ఎందుకింత డల్ గా వున్నావ్?" పద్మావతి వెంకటరమణ ను అడిగింది. "ఫీవరీష్ గా వుందే" పైకి చెబితే అమ్మ మళ్ళీ నాకు గుండు చేయిస్తానని మొక్కు కుంటుందని భయంగా వుంది. అక్కడికీ అమ్మకు తెలియకుండా మెటాసిన్ మింగా చెప్పాడు వెంకటరమణ. పద్మావతి కిసుక్కున నవ్వి "నిజమే. నేనూ అనుభవిస్తున్నాగా, నా తలను చూసి జిల్లెడుకాయ్!" అని ఎగతాళి చేస్తున్నారు. ఎప్పటికి పెరుగుతుందో ఏమో" బెంగగా అంది. వెంకటరమణకు సాయంత్రానికి జ్వరం ఎక్కువైంది. సంగతి తెలుసుకుని వరలక్ష్మి "జ్వరం తగ్గితే పిల్లాడి చేత తలనీలాలిప్పిస్తా" అని ఇమీడియట్ గా మొక్కేసుకుంది. వెంకటరమణకు గుండు భయంతో జ్వరం ఇంకో రెండు రోజులు ఎక్స్టెండ్ అయింది. అమ్మకు ఈ చాదస్తం ఎప్పుడు తగ్గుతుందో. అయినా ఏడుకొండల వాడికి తల నీలాల పిచ్చి ఎందుకో. పెద్ద శాడిస్ట్ అయివుంటాడు అనుకుని మళ్ళీ దేవుణ్ణి అంతమాటన్నానా అనుకుని వులికి పడ్డాడు.

"అన్నయ్యా! అందరూ మనల్ని పేర్లతో కాకుండా గుండుతోనే గుర్తిస్తున్నార్రా. అందులోనూ నువ్ వచ్చే ఏడు కాలేజిలో కూడా చేరతావ్, ఇలా గుండుతో వెళ్తే నిన్ను టీజ్ చేసి చంపరూ!" అంది పద్మావతి. "అయితే ఏం చేద్దామంటావ్" ప్రశ్నించాడు వెంకట రమ ణ. "మొక్కుకున్నా మొక్కును వెంటనే కాకుండా తీరిగ్గా తీర్చే ట్లుగా మొక్కుకోమని చెబుదాం" అంది పద్మావతి. ఇద్దరూ వెళ్ళి వరలక్ష్మితో మొరపెట్టుకున్నారు. వరలక్ష్మి అంతా విని "కలికాలం. బొత్తిగా భక్తి లేకుండా పోయింది. ఫ్యాషన్లు ఎక్కువయ్యాయి. ఏంచేస్తాం, ఎండాకాలంలోనే తీర్చే టట్లుగా మొక్కుకుంటాలే" అంది. "హమ్మయ్యా" అనుకున్నాడు వెంకటరమణ. అమ్మా నేను వచ్చే ఏడు టెన్త్ క్లాస్ కదా. గుండుతో వుంటే బావుండదు. అందరూ "ఎంచక్కా బారెడు జడలతో వస్తుంటే నాకేడుపొస్తోంది". అంది పద్మావతి. "పోన్లే అమ్మా ఇకనుంచి నీ విషయంలో మీ నాన్న తలనీలాలు ఇచ్చేట్లుగా మొక్కుకుంటాను" శాపావకాశం ఇచ్చినట్లు చెప్పింది. పద్మావతి ఎగిరి గంతేసింది!

వెంకటరమణ చదువరుడయి, ఉద్యోగస్తుడు కూడా అయ్యా డు. శైలజ అనే ఓ అమ్మాయిని ప్రేమించేసి అమ్మా, నాన్న ల ఆశీ ర్వాదం కూడా పొందాడు. పెళ్ళికి ముహూర్తాలు పెట్టుకున్నారు. అంతలో వెంకటరమణకు జ్వరం వచ్చేసింది. వరలక్ష్మికి వెంటనే ఆపద మొక్కులవాడు గుర్తుకొచ్చి "కొత్త దంపతులిద్దరూ పసుపు బట్టలతో కొండకొచ్చి తలనీలాలిస్తారని" తక్షణమే మొక్కుకుంది. వెంకటరమణకు జ్వరం తగ్గింది. మొక్కు విషయం చెప్పింది వర లక్ష్మి. "ఎంత పని చేశావమ్మా. నాతో సరిపెట్టక శైలును కూడా ఎం దుక్కలిపావ్ నేను ఎడ్జస్ట్ అయినా తనేమనుకుంటుంది" అన్నాడు వెంకటరమణ. ఏమి అనుకోదు. నిన్ను ప్రేమించిన పిల్లే కదా. నీకోసం ఆ పాటి చేయదా? మీ నాన్న కోసం కాపురానికి వచ్చిన కొత్తల్లో రెండుసార్లు నా తలనీలాలిచ్చా" అంది. విషయం శైలుకు తెలిస్తే తన పని గోవిందా....గోవిందా" అనుకున్నాడు వెంకటరమణ

# ఫోను

**శ్యామలాదేవి దశిక**

ఏమిటీ ? ఇంట్లో ఎవరూ లేకుండా, ఎవరి మీద అలా మండిపడుతున్నాను అంటారా? ఎవళ్ళు లేకపోవడమేమిటీ, ఇంటి నిండా కావలసినన్ని ఫోన్లు వున్నాయిగా? నేను ఎక్కడ ప్రశాంతంగా వుంటానో అని ఈ పక్షులు కాచుకూర్చుంటాయి, నన్ను పొడుచుకు తినడానికి! ఎప్పుడో ఓ రోజు ఇవన్నీ పీకి పారేసి మూట కట్టి మా వూరి చెరువులో విసిరేసి వస్తాను గోల వదిలి పోతుంది. ఇంట్లో వున్న ఫోన్లు, మీ బీపరు, ఫాక్స్ మిషను ... సరే సరి.

ఇవి చాలక మనిషికో సెల్ ఫోను. మీకేం మీ పాటికి మీరు వెళ్ళి పోతారు, వీటన్నిటిని భరించేది నేనేగా? బయటి కెళ్ళేటప్పుడు ఎవరి ఫోన్లు వాళ్ళు తీసికెళ్తారా అంటే అదీ లేదు. రోజు కొకళ్ళు మర్చి పోవడం! ఇవ్వాళ మర్చి పోవడం మీ సుపుత్రుడి వంతు! చెపుతున్నా వినకుండా చివరి నిముషం దాకా పడుకుని అప్పుడు పరుగులు పెడ్తూ వెళ్ళాడు. ఇక అక్కడి నుంచీ ఐదేసి నిముషాల కొకసారి ఫోను చెయ్యడం, వాడు పిలిచాడా? వీడు పిలిచాడా? ఎమైనా టేక్ స్ట్ మెసేజ్ లు వున్నాయా? అంటూ. వీడు చేసే ఆ బోడి వుద్యోగం మాట ఎలా వున్నా, ఇక్కడ నా పని నన్ను చేసుకో నివ్వకుండా చంపుకు తింటాడు!

ఈ పిల్లకు, ఫోను చెవికి అతికించేసుకుని గంటలు గంటలు మాట్లాడ్డం తెలుసుకానీ, తర్వాత వస్తువు జాగ్రర్త చేసుకోవడం తెలీదు. "ఇందు గలడందు లేడని " ఆ ఫోను ఎక్కడ పడితే అక్కడే వుంటుంది. వారం రోజులనాడు బుద్ధి గడ్డి తిని దాని పక్క సరి చేయడానికి వెళ్ళా. ఉన్నట్టుండి "బొయ్యి " మని శబ్దం అయితే ఏమైందో అని హడలి చచ్చాను! చూస్తే పరుపు కింద దాని సెల్ ఫోను అరుస్తోంది! మొన్నటికి మొన్న లాండ్రీ చేద్దామని హంపర్ లో చెయ్యి పెట్టానో లేదో, జర్రున ఏదో పాకితే ఏ పామో అని భయపడి పరిగెత్తా. తీరా చూద్దునుకదా బట్టల మధ్య దాని సెల్ ఫోను వైబ్రేట్ అవుతోంది!

ఇక చిన్నవాడు భూమికి జానెడు లేడు. నేను వద్దన్నా వినకుండా వుండాలంటూ మీరు వాడికీ ఓ ఫోను ఇచ్చారు. మాట్లాడితే చాలు స్కూలు నుంచి ఫోను చేస్తాడు "హోం వర్కు మర్చిపోయాను, బుక్ మర్చి పోయ్యాను, నా ఫైలెన్ మర్చి పోయ్యాను" తీసుకురా అంటూ. స్కూలుకు తీసుకెళ్లాల్సినవి మర్చి పోతాడు గానీ, సెల్ ఫోన్ తీసికెళ్ళటం మాత్రం మర్చిపోడు వెధవ! పిల్లలకు బుద్ధులు చెప్పే మీరు, మీ దగ్గర కొచ్చేసరికి "మీ బుద్ధి" ఎక్కడికో వెళ్ళి పోతుంది. మీ ఫోను, బీపరు సగం రోజులు ఇంట్లోనే పడి ఏడుస్తుంటాయి. ఎప్పుడు చూసినా ఏదో ఒకటి "కుయి కుయి " అంటూ "బర్ బర్ " అంటూ చప్పుళ్ళు చేస్తూ వుంటాయి. ఇక ఇంటి ఫోను సరే సరి "కెన్ ఐ టాక్ టు లేడీ ఆఫ్ ద హావుస్? మేమ్ వుయి నీడ్ యువర్ హెల్ప్ ... అంటూ కాల్చుకు తింటారు.

ఒకానొకప్పుడు ఫోను రింగవుతుంటే ఎంతో సంబరపడి పోయేదాన్ని! మీరు అమెరికా వెళ్ళిన కొన్నాళ్ళకు ఓ నాడు నాకు ఫోన్ చేసారు గుర్తుందా? అర్ధరాత్రి రెండింటికి మా పక్కింటి ఆఫీసరు సాంబమూర్తి గారు మా ఇంటి తలుపులు బాది "అమెరికా నుంచి నీకు ట్రంకా లోచ్చింది " అంటూ నా రెక్కుచ్చుకు లాక్కెళ్ళారు. ఫోనులో మనిద్దరం గొంతులు చించుకుని "హలో హలో" అంటూ ఎలా వున్నావంటే ఎలా వున్నారను కోవడంతోటే సరిపోయింది. ఇంతలోకే మూడు నిముషాలు అయిపోయిందంటూ ఆపరేటరు లైను కట్ చేసింది. ఆ తర్వాత ఆయన, నేను ఇద్దరం ఈ లోకంలో లేము. నా మొగుడు పిలిచాడనీ పైగా అమెరికా నుంచి పిలిచాడని నాకు మైకం కమ్మితే, అమెరికా ఆపరేటర్ తో మాట్లాడే అదృష్టం దొరికినందుకు మూర్తి గారికి మైకం వచ్చింది! ఆ తర్వాత ఆయన ఈ సంగతి మా వీధిలో వాళ్ళకు, ఆఫీసులో స్టాఫ్ కు ఎంత గొప్పగా చెప్పుకున్నారో!

నేను ఈ దేశం వచ్చినప్పుడు మన చిన్న ఎపార్ట్ మెంటులో వున్న ఫోన్లు చూసి ఆశ్చర్య పోయాను! లివింగు రూములో ఒక ఫోను, బెడ్ రూములో ఒక ఫోను, చివరికి వంటింట్లో కూడా ఫోను వుండటం చూసి ఇన్ని ఫోన్లున్న మనం ఖచ్చితంగా ధనవంతులం అనుకున్నా! ఆ తర్వాత మీరు పింక్ కలర్ లో ముద్దొచ్చే ఫోను తెచ్చి బెడ్ రూములో రెండో వైపు టేబుల్ మీద నా కోసం అమర్చి నప్పుడు ఇలాంటి మొగుడు నాకు తప్ప ప్రపంచంలో ఇంకెవ్వరికీ

వుండరని ఖాయం చేసేసుకున్నా!!

నేను వచ్చిన కొత్తల్లో మీరు ఆఫీసు నుంచి ఫోన్లు చేస్తుండేవారు. ఆ కబుర్లు ఈ కబుర్లు చెప్తూనే మీకు ఏం ఇష్టమో కూడా చెప్తుండేవారు. సాయంత్రం ఇంటికి వచ్చాక టేబుల్ మీద వంటకాలు చూసి ఆశ్చర్యం నటించేవారు! ఆ రోజుల్లో ఫోన్లు ఆడపిల్లల మొహాల్లాగా అందంగా వుండేవి. ఇంటి అలంకారంలో అవీ ఓ భాగంగా వుండేవి. అన్ని వస్తువులతో పాటు వీటిని కూడా అపురూపంగా చూసుకునేదాన్ని. కాలంతో పాటు ఫ్యాషన్లు మారినట్లే, టెక్నాలజీ పెరగటంతో ఫోన్ల ఆకారాలు, లక్షణాలు, అవసరాలు మారిపోయాయి. వెనకటి ఫోన్లు మన అవసరానికి పనిచేసి, తర్వాత వాటి స్థానంలో అవి దర్జాగా కూర్చునేవి. ఇప్పటి ఫోన్లకు పాపం ఒక్క క్షణం విశ్రాంతి లేదు, ఓ నిర్దుష్టమైన స్థానమూ లేదూ. మనం అడిగినవన్నీ క్షణాల మీద చేసే ఈ ఫోన్లను మన పని అయిపోగానే నిర్లక్ష్యంగా పక్కన పడేస్తాం. ఈ రోజు బావుందీ అని ఇష్టపడి కొనుక్కున్న ఫోన్నే రేపు ఇంకొకటి రాగానే దీన్ని చెత్త బుట్టలో విసిరేసి దాని వెంట పడతాం!

మనిషి ఆశకు, ఆనందానికి అంతులేదు. అవకాశం వుందికదా అని ఇష్టంవచ్చినట్లు వాడి అనవసరపు సంభాషణలు చేస్తూ లేని సమస్యలు సృష్టించుకుంటాం. మన ఎదురుగా లేని వాళ్ళ కోసం ఆరాట పడుతూ మన పక్కనే వున్న వాళ్ళను పలకరించటం మానేస్తున్నాం కదండీ?

ఏమిటీ? ఇప్పుడు నాతో ఏమయినా అన్నావా అంటారా?






This Page is sponsored by Pediatric and Adolescent Care Associates

## Pediatric and Adolescent Care Associates

## Ravi S. Chennapragada, MD, FAAP

Board Certified in Pediatrics
Experienced and individualized care

Daytime, evening, or weekend appointments available

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation
Most insurance plans accepted

Attending pediatrician at:
Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center
JFK Medical Center ▪ Somerset Medical Center

▪ Two convenient locations ▪

676 Route 202-206 North, Building 2
Bridgewater, New Jersey
(908) 927-1155

1667 Oak Tree Road
Edison, New Jersey
(908) 927-1155

# SUMA FOODS

**Teluguvaari Abhimaana Ruchi**

Quality, Taste
and Service

Ganesh
Murti





Snacks & Sweets by mail
For all your festival needs
Bobbatlu, Khaja, Kajjikaya
Mixture, Burelu and more

We ship anywhere
in the world

Fine Indian catering (Veg/Non-veg)
Event planning & management
Welcome packs & Gift packs
On-site preparation for
Weddings, Munj and
other large events

1184 Cozzens Lane, North Brunswick, NJ 08902 **(732) 940-1300** **sumafoods.com**

## Asalatha "Asha" Vikuntam

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

**Abrams, Hutchinson & Associates**

**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

## అమెరికాలో తెలుగు భాషా సాహిత్య సేవ


**డా. వేమూరి వేంకటేశ్వర రావు డా. కలశపూడి శ్రీనివాస రావు డా. వంగూరి చిట్టెన్ రాజు**

**(ఆంధ్రభూమి సౌజన్యంతో-published Oct 2009)**

ఆనందమొచ్చినా అవరోధమొచ్చినా మనిషికి మొదట వచ్చే పలుకు తానుమొదట పలికిన భాష అంటే- మాతృభాషలోనే ఉంటుంది. అర్ధ శతాబ్దంగా అమెరికాలో తెలుగువారి సంఖ్య పెరుగుతూ వచ్చింది. ఉత్తర అమెరికా భారతీయుల జనాభాలో తెలుగువారిది పంజాబీ, గుజరాతీ వారి తరవాత 3వ స్థానం. నేడు సుమారు 6లక్షలమంది తెలుగువారు ఉత్తర అమెరికాలో ఉన్నారని ఒక అంచనా. వీరిలో సుమారు 400మంది రచయితలు ఉంటారు. 6 లక్షల మందిలో 80 శాతం తెలుగు బాగా వచ్చినవారు అని అనుకొంటే అమెరికాలో తెలుగు రచయితల శాతం సుమారు 0.1 శాతం లేదా వెయ్యికి ఒక్కరిగా ఉన్నారని చెప్పవచ్చు. అమెరికావలసచరిత్ర మొదట తెరలు తెరలుగా అమెరికాకి జరిగిన వలస యాత్రల చరిత్ర గురించి తెలుసుకొందాం. యల్లాప్రగడ సుబ్బారావు వంటి వారిని మినహాయిస్తే తెలుగువారు అమెరికా వెళ్లటం 1950లలో మొదలయ్యిందనవచ్చు. ఈ అంకురార్పణకి ప్రేరణ కారణం అమెరికా ప్రభుత్వం వారు విద్యార్థులకి ఫుల్బ్రైట్ వేతనాలు ఇవ్వటం కొంత కారణం కావచ్చు. ఈ 1950 దశకంలో అమెరికా వెళ్లినవారిలో దరిదాపుగా అంతా కేవలం ఉన్నత విద్య కోసం వెళ్ళి తిరిగి భారతదేశం తరలివచ్చారు. వీసా నిబంధనలవల్ల ఫుల్బ్రైట్ వేతనాలు పుచ్చుకున్న వారు సర్వసాధారణంగా తిరిగి భారతదేశం రావలసిన పరిస్థితే దీనికి కారణం.

ఈ ఫుల్బ్రైట్ కెరటం వెంబడి, 1960 దశకంలో, అమెరికా వెళ్లిన తెలుగువారు విద్యార్థి వీసాలతో వెళ్ళేరు. దరిదాపుగా వీరందరూ 'గ్రీన్‌కార్డులు' సంపాదించుకుని అమెరికాలో స్థిరపడిపోయేరు. ఈ మార్పుకి ముఖ్య కారణం 1965లో ప్రెసిడెంటు జాన్సన్ 'ఇమ్మిగ్రేషన్' నిబంధనలు సడలించటమే. అంతవరకు అమెరికాలో స్థిరనివాసం ఏర్పరచుకోవాలంటే తెల్లవారి తరువాతే మిగిలినవారికి అవకాశం ఉండేది. ఈ నిబంధనని సడలించి "ప్రతిభ ఉన్నవారికే ప్రాముఖ్యత ఇవ్వబడుతుంది" అనేసరికి భారతీయుల రొట్టె విరిగి నేతిలోపడింది. అంతవరకు బిందు ప్రమాణంలో ఉన్న భారతీయుల వలస పిల్లకాలువగా మారింది.

వియత్నాంలో జరుగుతూన్న యుద్ధంవల్ల, 1970 దశకం పూర్వార్థంలో, అమెరికా వైద్య నిపుణుల కొరత ఏర్పడటంతో భారతీయ వైద్యులు ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఎక్కువ సంఖ్యలో అమెరికా వెళ్ళేరు. అమెరికాలో చదువుకోకుండా కేవలం ఉద్యోగాలకోసం వెళ్లినవారిలో వీరు ప్రథములు. ఇదే దశకపు ఉత్తరార్థంలో కంటికి కనబడని ప్రభంజనం మరొకటి చెలరేగింది. ఈ కాలంలో మైక్రోప్రోసెసర్లు (చిన్ని చిన్ని కంప్యూటర్లు) వాడుకలోకి రావటంతో కలన యంత్రాల వాడుక విస్తృతంగా పెరగటం ఉత్తరోత్తరా తెలుగువారికి వలసకి ఎంతగానో దోహదపడింది. ఈ చిన్ని చిన్ని కలన యంత్రాలలో పొదుపు కొరకు చిన్న చిన్న 'మాటలు' వాడేవారు. ఈ చిన్నమాటలో తేదీని ఇరికించి రాయటానికి, ఉదాహరణకి, 15 ఆగస్టు 1978ని 15 ఆగస్టు 78 అని క్లుప్తపరచి భద్రపరచేవారు. లోభికి ఖర్చు ఎక్కువట. ఈ లోభత్వపు అలవాటు శతాబ్దం అంతం అయేవేళకి అమెరికా వ్యాపారస్తులకి పెద్దపెట్టున ఖర్చు తెచ్చిపెట్టింది. ఇదే Y2K అన్న పేరుతో తెలుగువారికి ఒక వరంగా పరిణమించింది. కలన యంత్రాలని నడపటానికి వాడే క్రమణిక (ప్రోగ్రాము)లలో ఈ అంశాన్ని సరిదిద్దటానికి ఇంగ్లీషు రాయటం, చదవటం వచ్చినవారూ, కాలరు నలగకుండా కూర్చుని క్రమణికలు రాయగలిగేవారూ, చవకగా పని చెయ్యటానికి ఇష్టపడేవారూ అయిన వ్యక్తులు తొంబ తొంబలుగా కావలసి వచ్చింది. తెలుగువారి రొట్టె మరోసారి విరిగి నేతిలో పడింది.



For the if in life®
Employee Benefit Plans
Executive Benefit Plans
Pension & Profit Sharing Plans
401(k), 403(b), SEP, 412(i) Plans
Health Insurance
Business Buy Sell Insurance
Commercial Insurance
Life Insurance
Long-Term Care Insurance
Disability Income Insurance
IRA, Roth IRA & Annuities
Retirement Planning
Estate Conservation Strategies
Auto and Home Insurance
MetLife®
One Blue Hill Plaza, 2nd Floor
P.O Box 1666, Pearl River, NY 10965
www.joseph.metlife.com
Tel. : 845-620-3115
Cell. : 845-323-3666
Get a Quote FREE
George Joseph
Financial Services Representative
Investment Adviser Representative
e-mail: gjoseph@metlife.com
CA Lic.# OE85378
Metropolitan Life Insurance Company(MLIC), New York, NY 10036.
Some health insurance products offered by unaffiliated insurers through the Enterprise General Insurance Agency Inc.(EGA), 300 Davidson Avenue Somerset, NJ 08873-4175.
Securities and investment advisory services offered by MetLife Securities, Inc. (MSI) (member FINRA/SIPC), and a registered investment advisor. Auto and Home Insurance offered by Metropolitan Property and Casualty Ins. Co. (Met P&C®) and affiliates, Warwick, RI. MLIC, the EGA, MSI and Met P&C® are MetLife companies.
L1210150024[exp0112][AZ,CA,CT,FL,GA,MA,MD,NC,NJ,NY,OK,PA,TX,VA]

ఈ తరుణంలో వేలకొద్దీ తెలుగువారు అమెరికాకి తొంబ తొంబలుగా ప్రయాణం అయ్యేరు. చాలామంది చదువులు తక్కువైనా డబ్బులు బాగా గణించేరు. డబ్బు గణించడానికి ఇంగ్లీషు భాషే శరణ్యం, తెలుగు అనవసరం అనే అపోహకి గట్టి పునాదులు పడ్డది ఈ రోజులలోనే.

ఇలా రకరకాల సందర్భాలలో రకరకాల కారణాల మూలంగా అమెరికా వెళ్లిన తెలుగువారు తెలుగు భాషలో ప్రావీణ్యులు కారు. కవులు కారు, పండితులు కారు, పాత్రికేయులు కారు. అయినప్పటికీ వీరందరూ తెలుగు భాషకీ, తెలుగు సంస్కృతి ఎదుగుదలకి చేసిన సేవ విస్మరించటానికివీలులేనిది.

అమెరికాలో తెలుగు రచనలూ, ప్రచురణల ప్రారంభం అమెరికాలోని తెలుగువారు తెలుగులో కథలు, కావ్యాలు ఎప్పుడు రాయటం మొదలుపెట్టారో నిక్కచ్చిగా తెలియదు కాని 1964లో ఉత్తర అమెరికాలో మొదటిసారి తెలుగు కథ ప్రచురించింది కెనడాకు చెందిన స్వర్గీయ శ్రీ పులిగండ్ల మల్లికార్జునరావు. 1965 లగాయతు అడపాతడపా వేమూరి వైజ్ఞానిక కల్పనలు, ఆయన సతీమణి ఉమ అమెరికా జీవితాన్ని ప్రతిబింబించే వ్యాసాలు రాసి భారతి, ఆంధ్రపత్రిక, ఆంధ్రజ్యోతి మొదలైన పత్రికలలో ప్రచురించేవారు. ఈ సందర్భంలోనే అట్లాంటాలో పెమ్మరాజు వేణుగోపాలరావు, గవరసాన సత్యనారాయణ ప్రభృతులు 'తెలుగు భాషా పత్రిక' అనే రాత పత్రిక మూడు నెలలకొకటి చొప్పున విడుదల చేసేవారు. సైన్సుని తెలుగులో రాయించటం ఈ పత్రిక ధ్యేయం. ఈ పత్రికలో వేమూరి వేంకటేశ్వరరావు 1968లో రాసిన 'కంప్యూటర్లు' అనే పుస్తకాన్ని ధారావాహికగా ప్రచురించేరు. కంప్యూటర్ల గురించి తెలుగులో రాయబడ్డ మొట్టమొదటి పుస్తకం ఇదేనేమో! ఈ పుస్తకాన్ని ఎమెస్కో వారు ఇంటింటా సొంత గ్రంథాలయం ప్రణాళిక కింద ప్రచురించటానికి మంతనాలు జరుపుతూన్న సమయంలో ఎం.ఎం.రావు కాలధర్మం చెయ్యటంతో పుస్తకం వెలుగుచూడలేదు. నాలుగు సంవత్సరాల ప్రచురణ తరువాత ఈ పత్రిక ప్రచురణ ఆగిపోయినప్పటికీ వేమూరి వెంకటేశ్వరరావు మనసులో తెలుగు సైన్సు రాయాలనే నిద్రాణంగా ఉన్న కోరికని ఈ పత్రిక మేల్కొలిపింది. తరువాతే వేమూరి జీవరహస్యం, రసగంధాయ రసాయనం, జీవనది అనే పుస్తకాలూ కించిత్భోగో భవిష్యతి అనే సైన్సు కథల సంపుటం ప్రచురించేరు.

1970లో కెనడాలో 'వాణి' మరియు అమెరికాలో 'తెలుగు భాషా పత్రిక' అనేవి ఉత్తర అమెరికాలో మొదలుపెట్టబడిన మొదటి తెలుగు పత్రికలు. 1995లో వంగూరి ఫౌండేషన్ తెలుగు పుస్తక ప్రచురణ మొదలుపెట్టి, ఇప్పటిదాకా 40పుస్తకాలు ప్రచురించారు. 'తానా'వారు, 'ఆటా'వారు, 'సిలికానాంధ్ర'వారు, 'అప్పాజోశ్యుల విష్ణుభట్ల కందాళం ఫౌండేషన్' వారు మరియు స్వంతంగా ఎందరో రచయితలు ఎన్నో తెలుగు పుస్తకాలు ప్రచురిస్తున్నారు. అందరివి కలిపి సుమారు 200 పుస్తకాలు దాటి ఉంటాయి. 1998లో మొదటి తెలుగు వెబ్ మేగజైన్ 'ఈమాట' మొదలుపెట్టారు.

తెలుగువారి సృజనకి పత్రిక రూపంలో ఒక వేదిక ఉండాలనే తలంపుతో 1983-84లో కిడాంబి రఘునాథ్ 'తెలుగు జ్యోతి' అనే అచ్చు పత్రికని స్థాపించి, అహర్నిశలూ శ్రమించి, జీవితకాలపు చందాలు పోగుచేసి చాలా సమర్థవంతంగా నడిపేరు. ఇప్పటికీ ఆ పత్రిక భావరాజు మూర్తి సంపాదకీయంలో నడుస్తోంది. తానా వారి సంస్థాగత పత్రిక 'తానా పత్రిక' అని నామకరణ చేసి, తొలి సంపాదకునిగా వ్యవహరించినదీ స్వర్గీయ కిడాంబి రఘునాథ్‌గారే. తరువాత ఈమధ్య జంపాల చౌదరి విశేషంగా ధనం వెచ్చించి, సర్వాంగ సుందరమైన తెలుగునాడిని అయిదేళ్ళు నడిపి, నష్టాలకి తట్టుకోలేక ఈమధ్యనే ఆపేశారు. ఇదివరలో అలాగే మూతపడిన మరొక పత్రిక దండమూడి రామమోహనరావుగారి 'తెలుగు అమెరికా'. ఇవే కాకుండా అమెరికాలో వెలసిన తానా, ఆటా సంఘాలు రెండేళ్లకొకసారి జరిగే సమావేశాల సందర్భంలో ప్రచురించే జ్ఞాపికలు కాకుండా 'తానాపత్రిక', 'అమెరికా భారతి' అనే మాసపత్రికలు ప్రచురించి వాటిల్లో అప్పుడప్పుడు కథలు,

# BALACHANDAR JAYARAMAN

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**282 SAVOY AVENUE**
**EDISON, NJ 08820**

**Email: balajayaraman@msn.com**
**732-539-0924 (tel)**
**732-382-3151 (fax)**

**Member: AICPA**
**Member: NJSCPA**

**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation** **Low Cost / High Quality Service**

**Prompt & Individual Attention by a CPA**

**On-Time Performance** **High Customer Satisfaction**

- *Tax Planning and Preparation*
- *Accounting and Auditing Services*
- *New Business Setup*
- *Financial Statements: Compilations, Reviews & Audits*
- *Sales Tax and Payroll Tax Returns*
- *Financial and Compliance Services for Government Programs*
- *For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits*

*CALL ME AT 732-539-0924*

వ్యాసాలూ ప్రచురించేవారు. చందూరి మురళి నేతృత్వంలో అమెరికా భారతి మంచిమంచి కథలు ప్రచురించింది. చికాగో నుంచి శొంఠి శారదా పూర్ణ సంపాదకీయంలో 'సప్నా' సంస్థ ద్వారా వెలువడుతున్న పత్రిక 'బ్రాహ్మి', ఇతర ప్రచురణలూ గ్రాంథిక భాషకి పెద్దపీట వేస్తున్నాయి.

ప్రచురణ రంగంలోనూ, సాహితీ సమావేశాలకూ చెప్పుకోదగ్గ ప్రయత్నం చేసిన మరొక సంస్థ వంగూరి ఫౌండేషన్. తెలుగుసీమలో ఉంటూన్న తెలుగువారికి పరిచయమైన మరొక అమెరికా రచయిత మందపాటి సత్యం. ఈయన రాసిన ఎన్నారై కథలు, అమెరికా భేతాళుడి కథలు భారతదేశంలో విశేషంగా ఆదరణ పొందేయి. అమెరికాలో అత్యధిక సంఖ్యలో కథలు వ్రాసిన రచయిత మందపాటి సత్యంగారే. వేమూరి రామనాథం రాసిన స్వతంత్ర సిద్ధి అనే పద్యకావ్యం విమర్శకుల మన్ననలు పొందింది. అలాగే విశ్వనాథఅచ్యుత దేవరాయలు అనేక గ్రంధాలు ప్రచురించారు. అమెరికాలో ఉన్న తెలుగువారు నడిపే రెండు తెలుగు ఈ-పత్రికలు (కె.వి.ఎస్.రామారావు చేత స్థాపించబడి ప్రస్తుతం వేలూరి వెంకటేశ్వర రావు నడుపుతూన్న ***ఈమాట***, కిరణ్ ప్రభ నడుపుతూన్న **కౌముది**) ప్రపంచ వ్యాప్తంగా మన్ననలు అందుకుంటున్నాయి. అమెరికాలో తెలుగువారు ప్రచురించిన గ్రంథాల విస్తృతి నాటకాల నుండి నిఘంటువుల వరకు వ్యాపించి ఉంది. కథా వస్తువుల వ్యాప్తి హాస్యం నుండి వైజ్ఞానిక కట్టు కథల వరకూ ఉంది. పద్యాలు, పద్యమాలికలు, వ్యాసాలు, స్వీయచరిత్రలు, అనువాదాలు, ఇలా ఒకటేమిటి, అమెరికాలో ఉన్న తెలుగువారు సృసించని తెలుగు సాహత్య పక్రియ లేదేమో! వేమూరి వెంకటేశ్వరరావు సంకలించిన నిఘంటువును చూసి ''ఇక్కడ ఇటువంటి ప్రయత్నం కొరకు నాలుగేళ్ళ క్రితం నాలుగున్నర లక్షలు మంజూరు అయింది. మేము చెయ్యవలసిన పనిని మా కంటే ముందుగా మీరే చేసిపెట్టేరు'' అని తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు కీ.శే. జి.వి.సుబ్రహ్మణ్యంఅన్నారు. కలన యంత్రాలపాత్ర తెలుగువారి ప్రగతికి కలన యంత్రాల సాంకేతిక పురోభివృద్ధి అపారంగా తోడ్పడిందనటానికి సందేహం లేదు. కంప్యూటర్ల ప్రతిభ కేవలం లెక్కలు చెయ్యటానికి మాత్రమే పరిమితం కాదని మొదట్లోనే గ్రహింపుకి వచ్చింది. కంప్యూటరు సహాయంతో మాటలు కూర్చి, వాక్యాలు నిర్మించి అందంగా అచ్చుకొట్టడానికి ప్రయత్నాలు జరిగిన మొదటి రోజులలోనే ఇంగ్లీషు అక్షరాలని ప్రమిదల రూపాలలో అమర్చి, కాగితాల మీద అచ్చుకొట్టి దీపావళి శుభకాంక్షలు పంపుకున్నారు తెలుగువారు. తరువాత ఇవే శుభాకాంక్షలని ఈ-టపా ద్వారా పంపటం నేర్చుకున్నారు. ఇటువంటి ప్రయత్నాలే క్రమేపీ పరిణతి చెంది తెలుగు అక్షరమూర్తులు ("ఫాంట్లు") నిర్మాణానికి దారితీశాయి. ఇటువంటి ఫాంట్లని కుటీర పరిశ్రమలా చాలామంది తయారుచేసేరు. పేరిస్లో, 1985 ప్రాంతాలలో, దీనా, బొస్సీలతో కలిసి కలశపూడి శ్రీనివాస రావు ఈ రకం ప్రయత్నం ఒకటి చేసేరు. ఈ రోజుల్లోనే యూనివర్సిటీ ఆఫ్ కేలిఫోర్నియాలో ప్రొఫెసర్ హార్ట్ తెలుగు, తమిళం, హిందీ అక్షరమూర్తులని ఒక్క 'డిస్క్'మీద పెట్టి పాతిక డాలర్లకి అమ్మేవారు. హార్టు నిర్మించిన ఫాంట్లు వాడకాన్ని సాధకం చెయ్యటానికి వేమూరి తను సేకరించిన అపారమైన పారిభాషిక పదజాలాన్ని కంప్యూటర్‌లోకి ఎక్కించటం మొదలుపెట్టేరు. ఈ అక్షర మూర్తులతో పని జరిగేది కాని, పనితనం అందంగా ఉండేది కాదు. ఈ సందర్భంలోనే కెనడాలో ఉన్న దేశికాచారి సర్వాంగ సుందరంగా ఉన్న పోతన ఫాంట్లు నిర్మించి పుణ్యం కట్టుకున్నారు. తానా వారి ప్రోద్బలంతో పోతన అక్షరమూర్తులని అందరికీ ఉచితంగా అందుబాటులో ఉండేటట్లు బహిరంగ వేదిక మీద భద్రపరిచేరు.

అందమైన అక్షరమూర్తుల కోసం ఇలా ఒక పక్క ప్రయత్నాలు జరుగుతూ ఉండగా మరొక ప్రక్క ఇంగ్లీషు అక్షరాలు ఉన్న కంప్యూటరు కీ బోర్డు ఉపయోగించి తెలుగు లిపిని ముద్రించే విధానాలలో కొన్ని ప్రయత్నాలు జరిగేయి. ఇందులో ముఖ్యంగా చెప్పుకోవలసినది రైస్ యూనివర్సిటీ నుండి రామారావు కన్నెగంటి, ఆనంద కిషోర్, (తదుపరి రమణ

జువ్వాడి) వెలయించిన RT/RTS వ్యవస్థ. ఈ పద్ధతి ఉపయోగించి తెలుగుని ఇంగ్లీషు లిపిలో రాయటంలో స్థాయీకరణ వచ్చింది. కాని తెలుగుని తెలుగు లిపిలో చూసుకుంటే ఉన్న ఆనందం ఇంగ్లీషు లిపిలో చూస్తే రాదు కదా. ఈ కొరత తీర్చటానికి నాగార్జున వెన్న 'పద్మ'ని తయారుచేసి అందరికీ ఉచితంగా లభించే విధంగా బహిరంగంగా విడుదల చేసేరు. ఈ పనిముట్టు వల్ల రచనోత్పత్తి యొక్క సమర్ధత అపారంగా పెరిగింది. తమచుట్టూ జరుగుతున్న విషయాలేమిటో తెలుసుకోవాలన్న తృష్ణ మానవ సహజం. ఇటువంటివారి పిచ్చాపాటి సంభాషణలకీ, కేవలం కాలక్షేపానికీ, 1990లలో, ఒక వేదిక కావలసి వచ్చింది. ఈ అవసరం తీర్చటానికి 'తెలుగు' (తెలుగు సాహిత్యం) అనే వేదికను నిర్మించటానికి కృషిచేసినవారిలో పిల్లలమర్రి రామకృష్ణ, వే.వే, శొంఠి రత్నాకర్ ఆద్యులు. ఈ కంప్యూటర్ వేదిక అందరి అభిప్రాయాలకి విశృంఖలమైన ప్రవేశం కల్పించటంతో ఈ ప్రయత్నానికి ఆదిలోనే హంసపాదు వచ్చింది. దీని స్థానంలో రచ్చబండ అనే మరొక వేదిక వెలిసింది. అభిప్రాయాలు వెలిబుచ్చేవారు సభ్యత హద్దులు మీరి ప్రవర్తిస్తే వారిని నియంత్రించే హక్కుతో నిర్వాహకులు సమర్ధవంతంగా నడిపేరు. ఇప్పటికీ రచ్చబండ నడుస్తోంది కాని, పూర్వపు వైభవం ఇప్పుడులేదు.

అంతర్జాల పనిముట్లను అద్భుతంగా వాడుకుంటూ వ్యక్తిగత బ్లాగుల పేరిట, అమెరికాలో కొన్ని వందలమంది, ముఖ్యంగా యువతరం వారు సాహిత్య సృష్టి చేస్తున్నారు. ఎటొచ్చీ http://koodali.org మొదలైన వాటిల్లో స్వైరవిహారం చేస్తున్న ఈ బ్లాగులు సాహిత్యం కంటే అనేక విషయాలపై అనేక అభిప్రాయాల వేదికగా కూడా ఉంటూ కలగాపులంగా ఉంటుందనే అభిప్రాయం ప్రబలంగా ఉంది. ఈ నేపథ్యంలో తెలుగు వికీపీడియా http://en.wikipedia.org/wiki/Telugu_language ఛాలా ప్రాముఖ్యత కలిగింది. తెలుగుబడి తమ పిల్లలకి తెలుగునేర్పాలని కొన్ని వేలమంది ప్రవాసాంధ్రులు


# RDS Service Center

**1189 Englishtown Rd, Old Bridge, NJ 08857.**

**Complete car care or repair, Foreign and domestic cars.**

www.Andhragarage.com, PH: (732) 723-0095



**Summer car care $49.95***

Lube oil; filter change, top off fluids
Inspect hoses and belts.
Inspect battery
Tire rotation, check tread depth,
Tire pressure, Check brakes.



**Oil Change with Filter**
Includes up to 5 quarts of oil.
Free 14 point safety check.
**ONLY $19.95**

**Brake Special**

2 Wheel front or rear brakes
Only $129.95*

***Most 2 wheel drive cars, 4 Wheel and hub type rotors, Ceramic pads, Resurface rotors extra.**

గత ఏభై ఏళ్ళుగా ప్రయత్నిస్తూనే ఉన్నారు. అమెరికాలో ఎన్నో చోట్ల ఈ బడులు పిల్లలకి తెలుగు భాష నేర్పడానికి గట్టి ప్రయత్నం చేసాయి. ఇంచుమించు అన్ని నగరాలలోనూ, సంస్థాగతంగా కంటే వ్యక్తిగతంగా అనేకమంది చేసిన కృషివలన నేటి అమెరికా రెండవ తరం వారిలో కొద్ది మందికైనా తెలుగు బాగా వచ్చును. వారిలో కొద్దిమంది వారి పిల్లలకు, మూడవ తరంవారికి, తెలుగు నేర్పించాలని ప్రయత్నించడం తెలుగు భాషాభిమానులందరికి ఆనందం ఇస్తుంది. కూచిభొట్ల ఆనంద్ నాయకత్వంలో 'సిలికానాంధ్రా' వారి 'మనబడి' పేరిట అమెరికా పిల్లలకి తెలుగు నేర్పే ప్రయత్నం చెప్పుకోదగ్గ స్థాయిలో జరుగుతున్నది.

ప్రపంచరంగంమీదతెలుగు "దేశ భాషలందు తెలుగు లెస్స" అంటూ మనం ఎంతగా నెత్తీ నోరూ మొత్తుకున్నా తెలుగుకి అంతర్జాతీయంగా గుర్తింపు రాదని, అటువంటి గుర్తింపు కావాలంటే తెలుగు ఉనికిని, తెలుగు సాహిత్యపు ఔన్నత్యాన్నీ ప్రపంచానికి ఇంగ్లీషు ద్వారా పరిచయం చెయ్యవలసిన బాధ్యత తెలుగువారి మీదే ఉందనే నమ్మకంతో అమెరికాలో అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి. నిడదవోలు మాలతి తూలిక అనే ఈ-పత్రిక ద్వారా తెలుగు కథలని ఇంగ్లీషులోకి అనువాదాలు చేయించి ప్రచురిస్తున్నారు. వెల్చేరు నారాయణరావు తెలుగు కావ్యాలని కొన్నింటిని ప్రశంసాత్మకంగా ఇంగ్లీషులో పరిచయం చేసెరు. ఇదేవిధంగా తెలుగు కథలని, తెలుగు నవలలనీ ప్రపంచానికి పరిచయం చెయ్యవలసిన అవసరం ఎంతైనా ఉంది. 'సైబర్ కూలి' కోసం ఇంగ్లీషుని రెండవ భాషగా నేర్చుకుంటున్న తెలుగువారు ఈ పని చెయ్యటం కష్టం. ఇదే పనిని ఇంగ్లీషు మాతృభాషగా ఉన్న దేశాలలో పుట్టి పెరిగిన తెలుగువారి పిల్లలు ఎంతో సమర్థతతో చెయ్యగలరని నారాయణరావు అంటారు. తెలుగుకి కావలసినది ప్రాచీన హోదా ఒక్కటే కాదు; తెలుగుకి కావలసినది ఆధునిక హోదా, అంతర్జాతీయ హోదా కూడా. ఇటువంటి హోదా పొందాలంటే తెలుగుని ప్రపంచ విశ్వవిద్యాలయాల్లో బోధించాలి. ప్రపంచ వేదికల మీద తెలుగు భాష, సంస్కృతి మీద పరిశోధనలు జరగాలి. ప్రపంచంలో పరపతి ఉన్న పరిశోధనా గ్రంథాలలో తెలుగు భాషపై జరిగే పరిశోధనా ఫలితాలని ప్రచురించాలి. ఇవన్నీ జరగాలంటే ప్రపంచ హోదా ఉన్న విశ్వవిద్యాలయాల్లో తెలుగు బోధన జరగాలి. ప్రపంచంలో దరిదాపు 250 విశ్వవిద్యాలయాల్లో సంస్కృతం బోధిస్తున్నారు. వంద విద్యాలయాలకి పైబడి హిందీ బోధన జరుగుతోంది. కనీసం పనేనండు విద్యాలయాల్లో తమిళం నేర్పుతున్నారు. బెంగాలీ, పంజాబీ కూడా కొన్ని చోట్ల నేర్పుతున్నారు. **విస్కాన్సిన్‌లో గత ముప్పై ఏళ్ళుగా ఉన్న తెలుగు బోధన, పరిశోధన నారాయణరావు పింఛను పుచ్చుకోగానే ఆగిపోబోతోంది ఈ వెలితిని పూడ్చటానికి కాలిఫోర్నియాలో వున్న తెలుగు వారు బర్కిలీ**


**With Compliments from:**

Cosmic
Stone & Tile Distributors
475 Jersey Avenue, New Brunswick, NJ 08901
Tel: (732) 937 5400 Fax: (732) 937 6969 www.cosmicstone.com

**Wholesale distributors of:**

***Slabs & Tiles of granite, marble, onyx, crystal glass & engineered stone & Tiles of polished or glazed porcelain, ceramic & concrete***

**లో ఉన్న కలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో తెలుగు పీఠం స్థాపించటానికి నిధులు పోగుచేస్తున్నారు. ఇప్పటికి అయిదు లక్షల డాలర్లు పోగయింది. ఒక తాత్కాలిక తెలుగు ఉపన్యాసకురాలు తెలుగు నేర్పుతున్నారు. ఈ పీఠం చిరస్థాయిగా నిలబడి ప్రపంచ స్థాయి చేరుకోవాలంటే ఉరమరగా మరొక పది లక్షల డాలర్లవరకూ కావాలి. ఆ నిధి మీద వచ్చే వడ్డీని మాత్రమే ఖర్చుపెట్టి తెలుగు బోధన చెయ్యటం, విద్యార్థి వేతనాలు కల్పించటం వంటి పనులు చెయ్యాలని సంకల్పం.**

ఇటీవల తానా వారి ప్రోత్సాహంతో యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్, ఆస్టిన్‌లోతెలుగు బోధనా తరగతులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా చెప్పుకోవలసిన విషయం ఒకటుంది. **న్యూయార్కులో స్థిరపడిన కలశపూడి శ్రీనివాసరావు పాట్రన్‌గా 'సమగ్ర తెలుగు వాఙ్మయ సూచిక' ప్రాజెక్టుని 2002లో ప్రారంభించారు.** ఈ ప్రాజెక్టులో 1850 నుండి తెలుగులో అచ్చయిన పుస్తకాల వివరాలు అకారాది క్రమంలో ఇస్తారు. పుస్తకం, రచయితల పేరు, ప్రచురించిన సంవత్సరం, ప్రచురణకర్తల వివరాలు వంటివి ఇందులో ఉంటాయి. ఆ పుస్తకాలు లభించే చోటు కూడా ఉంటుంది.

ఈ సూచికలో సుమారు రెండు లక్షల ఏభై వేల నుండి మూడు లక్షల గ్రంథాల వివరాలు ఉంటాయి. త్వరలో దీనిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాతప్రతుల భాండాగారం మరియు పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో వెబ్‌సైట్లో ఉంచడం జరుగుతోంది.

తెలుగులో తెలుగువారు రాబోయే తరంలో మరింతగా తెలుగు నేర్చుకొనే వీలుంది. రచయితలు, రచయిత్రులు అమెరికాలో తెలుగుని వాసిలో, రాసిలో కూడా పెంచి పోషించాలని భావిస్తున్నారు.

**తెలుగు భాష, సాహిత్య చరిత్రలో అమెరికా తెలుగుకి ప్రముఖమైన, ప్రత్యేకమైన స్థానం ఉంటుందని మా నమ్మకం.**

మన మాతృదేశంలోనే కాక, ప్రపంచ వ్యాప్తంగా తెలుగు భాషా, సాహిత్యాల వ్యాప్తికి ఆంధ్రప్రదేశ్‌లో అమలులో ఉన్న ప్రభుత్వ విధానాలే పెద్ద అడ్డంకిగా ఉన్నాయేమో అని కూడా మేము అభిప్రాయపడుతున్నాం.


# Simhadri M Gupta MD

**Board Certified in Neurology since 1998**

**Trained at Mt Sinai Hospital, NY city**
**Subspecialty Neuromuscular disease**

Office Locations

2 Lincoln Highway, Suite 302
Edison, NJ 08820

81 Veronica Avenue, suite 201
Somerset, NJ

Telephone: 732-548-1770; 732-548-1778 Fax 732 548-1772

Languages: English, Telugu, Gujarati, Hindi, Kannada and other translations

# సత్సంకల్పం

**రామదాసు మాధవి కృష్ణ, హైదరాబాదు**

"మీరు తప్పకుండా ఈ ఫంక్షన్ కు రావాలి. మీకు ఇబ్బంది కలగకూడదు అని ముందుగానే ఆహ్వానం పంపిస్తున్నాము". కేశవపాలెం నుండి వచ్చిన ఆహ్వాన పత్రికను చదివాడు శ్రీనివాస మూర్తి. ఆధునిక హంగులతో క్రొత్తగా కట్టబడిన విద్యాలయ ప్రారంభానికి సంభందించింది. అదే సమయంలో ఇంకో ఆహ్వానము పెద్దనాన్నగారి అబ్బాయి నుండి "అన్నయ్యా! మీ ఆశ్సీసులతో పెద్దవాడినయ్యను, మా అమ్మాయి పెళ్లి. ఇదే మా ఇంట్లో ప్రధమ శుభకార్యం. మీరు తప్పకుండా కొన్ని రోజులు మాతో గడిపితే సంతోషంగా ఉంటుంది. వివాహానికి తప్పకుండా రమ్మ"ని కనకాపురం నుండి ఆప్యాయతతో నిండిన ఆహ్వానము.

కేశవపాలెం, కనకాపురం దగ్గర ప్రదేశాలే. విశాఖపట్టణ విమానాశ్రయానికి దగ్గరగా రోడ్డు మీద ఉండే గ్రామాలే. ఈ రెండిటితో చాలా అనుబంధము ఆప్యాయత కలిగిన మూర్తికి ఆహ్వానాలు ఆనందాన్ని ఇచ్చాయి. కేశవపాలెం పుట్టిన ఊరు, కనకాపురం హైస్కూలు విధ్య అభ్యసించిన ఊరు. శ్రీనివాసమూర్తి ఇంజినీరుగా నలభయి సంవత్సరాలుగా అమెరికాలో స్థిర పడ్డాడు. దేశ సంస్కృతిని కానీ, మాతృభాషను కానీ, మానవీయతను కానీ మరిచిపోకుండా అనుబంధాలను కొనసాగిస్తున్నవాడే. ఇండియాకి వచ్చినప్పటికీ బంధువులందరూ వివిధ ప్రాంతములలో ఉన్న మూలాన ఉద్యోగ బాధ్యతలు, పిల్లలు మూలాన అందరితో గడపడానికే సమయం కుదిరేది కాదు. స్వస్థల దర్శనాభిమానము అంతర్లీనముగా ఉండేది. ఈ రెండు ఆహ్వానములతో అభిమానము పొంగి భార్య కమలతో సంప్రదించి వెళ్ళడానికి నిశ్చయించాడు. యాంత్రికంగా ఉండే జీవన విధానం నుండి మనసు మార్పును కోరుకుంటోంది. భార్యతో ఈ విషయం చెప్పగానే "కేశవపాలెం" అనగానే మీ మనసు ఆగదు మిమ్మల్ని ఎవరూ పట్టుకోలేరు అంటూనే తన బంధువులు కూడా ఇండియా లోనే ఉన్నందున ఏమీ అభ్యంతరం లేకుండా ప్రయాణ సన్నాహాలు చేసింది. అనుకున్నట్లుగానే ఇండియా కి చేరారు. ఇండియాకి చేరడం ఒక ఎత్తు అయితే గ్రామానికి చేరడం

ARE YOU OR YOUR FAMILY MEMBERS SUFFERING FROM SEIZURES OR FITS?
HAVE YOU BEEN DIAGNOSED WITH EPILEPSY?
I CAN HELP.

**GAUTAMI K. RAO, MD**

**MEDICAL DIRECTOR, COMPREHENSIVE EPILEPSY UNIT**
**ASSISTANT PROFESSOR OF EPILEPSY**
**BOARD CERTIFIED NEUROLOGY**
**JFK NEUROSCIENCES INSTITUTE**
**EDISON, NJ 08818**
**732-321-7010**

**APPOINTMENTS AVAILABLE IMMEDIATELY. CALL TODAY!**

We offer comprehensive epilepsy evaluations, at our LEVEL 4 epilepsy center, including state of the art neuroimaging, neuropsychological evaluations and epilepsy surgery.

HELP US TO HELP YOU CHANGE YOUR LIFE FOR THE BETTER
**LANGUAGES: TELEGU, HINDI, FRENCH, ENGLISH**

THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA

VENKAIAH DAMA MS PE. CLU. ChFC

143-02 45· AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

(In Financial Services since 1976)



TAX SAVINGS and/or DEFERRALS

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES

రెట్టింపు శ్రమ. అయినా ముందు పెళ్లికి వెళ్లి అందరి బంధువులను కలిసారు. వారిని చూడగానే బలం వచ్చింది. ప్రయాణ బడలిక చిటికెలో మాయమయ్యింది. అభిమానాలు చూపిస్తున్నా ఆర్థిక ఇబ్బందులున్న వారిని గమనిస్తూనే ఉన్నాడు. నిజానికి అడపా దడపా అందరికి సహాయము చెసినవాడే. పెళ్లి సవ్యంగా జరిగింది.

కేశవపాలెం వచ్చిన వెంటనే ఆహ్వానం పంపిన మిత్రుడు (ఊరి సర్పంచి) శేషగిరి ఎదురువచ్చి అతిధి మర్యాదలు చేసాడు. చిన్ననాటి కబుర్లు చెప్పుకున్నారు. స్కూలు భవనం దగ్గరకి తీసుకువెళ్ళాడు. ఎంతో అందంగా ఆధునికంగా నిర్మింపబడిన భవనంపై "దుర్గా చంద్రశేఖర్ విద్యానికేతన్"అని రాయబడి ఉంది. మూర్తి సంభ్రమంగా తల్లితండ్రుల పేర్లు చూసాడు. స్కూల్ కట్టిన స్థలంలోనే మా ఇల్లు ఉండేది అని ప్రక్కన ఉన్న శ్రీమతితో చెప్పాడు. ఆ ఇంట్లోనే మేము పది మంది అన్నదమ్ములం, అక్క చెల్లెళ్ళం హాస్యోక్తులతో చిన్న చిన్న వాదనలతో అందరం కలిసి భోజనం చేసేవాళ్ళం. మాకు ఇతర స్నేహితుల అవసరం కావాలని అనిపించేది కాదు. "ఇల్లు విశాలంగా పెద్ద వంటిల్లు, హాలులో ఉయ్యాల బల్లతో, వీధి అరుగులు విశాలంగా ఉండేవి. వాకిట్లో దేవకాంచనం మొక్క, ఇంటికి కుడివైపున రెండు కొబ్బరి చెట్లు. ఎదురుగా ఆచార్యులవారి ఇల్లు కొంచెం దూరంలో "రామాలయం" స్మృతి పధంలో మెదిలాయి. రామాలయంలో ఉన్న బొగడ చెట్టు కూడా గుర్తుకు వచ్చింది. బొగడ చెట్టు మీద కోతి కొమ్మచ్చి ఆటలు, ఆ చెట్టు కింద ఆడిన చెడుగుడు (కబ్బడి) ఆట సమయం తెలియకుండా ఆడుతుంటే ఎవరో ఒకరు పెద్ద వాళ్ళు "ఆటలు చాలించి ఇళ్లకు వెళ్ళండి ప్రొద్దుపోయ్యింది" అనే వరకు అట్లానే ఆడుకోవడం గుర్తుకువచ్చి అదే ధ్యాసలో ఉండి మాట్లడకపోవడంతో మిత్రుడు “అదేమిటి మూర్తి! అలా ఉండిపోయావు? రా స్కూలు చూద్దాం” అంటూ నాన్నగారి మంచితనం గురించి చెప్పడం మొదలు పెట్టాడు. నిజానికి మూర్తి కూడా నాన్నగారు ఎంత అభినందనీయులు అనుకున్నాడు. పది మంది పిల్లలని విద్యావంతులు గాను, బుద్ధిమంతులుగాను చేసారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నా చదువుకుంటాను నాన్నగారు అంటే ప్రోత్సహించారు. వర్షాధార వ్యవసాయం మీద ఆధారపడిన రోజులు. ఆదాయం కూడా అంతంత మాత్రమే. "విద్య నిగూఢంబగు విత్తము" అంటూ పిత్రార్జితమయిన పొలాన్ని అమ్మడానికి కూడా వెనకాడలేదు. ఆస్తి కన్నా వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడేలా చెయ్యాలి అంటూ మగ

పిల్లలకి ఆడపిల్లలకి చదువులు చెప్పించారు. కోపం, కఠినత్వము ఎక్కువ. కేకలు కూడా వేస్తుండేవారు. ఇప్పటి రోజుల్లో ఒకరిద్దరు పిల్లలైనా ఎంతో శ్రమ పడవలసి వస్తోంది. ఇప్పటి పిల్లలు మరీ సున్నిత మనస్కులు. అధికారం, ఆధిపత్య ధోరణలు పనికిరావు. ఏమయితేనేం "చంద్రశేఖరరావు గారి ఇల్లంటే సరస్వతి నిలయం" అని గ్రామానికి స్ఫూర్తి దాయకం అయ్యారు అని తలచుకున్నాడు.

గ్రామం ఎంత అభివృద్ధి చెందిందో చూడడానికి నాలుగు వీధులూ పరికించాడు. ప్రజల జీవన విధానంలో మార్పు వచ్చింది. ఆధునిక ఎలెక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోనులు ఉపయోగించడంలో ముందంజలోనే ఉన్నారు. చిన్న చిన్న ఇళ్ళ స్థానంలో డాబా ఇళ్ళు కూడా వచ్చాయి. అదే సమయంలో పెద్ద ధ్వనులతో చెవులు హోరు మనిపించేలా సినిమా పాటలు వినబడ్డాయి. ఏ వీధిలో చుసినా చెత్త చెదారాలు అలానే ఉన్నాయి. కొంత మంది విద్యార్ధులు శ్రద్ధగా చదువుకుంటున్నవారు ఎందుకు ఇంత పెద్ద ధ్వని చదువు పాడవుతోంది అని బాధ పడడము, పెద్దవారు నిద్రాభంగము కలుగుతోంది అని అనుకోవడం విని, తనకు అట్లానే అనిపించి మిత్రుడితో శబ్ద కాలుష్యము, వాతావరణ కాలుష్యము వలన జరిగే నష్టాలు వివరిస్తూ ఆ విషయంలో విదేశీయులు ఎంత జాగ్రత్తగా ఉంటారో చిన్న ఉపన్యాసం ఇచ్చాడు. వారిలో ఉండే పని సంస్కృతి (వర్క్ కల్చర్), క్రమశిక్షణ ఆదర్శప్రాయమని చెప్పాడు. వీధులన్నీ సుపరిచితంగా అనిపించాయి. పుట్టిపెరిగి విద్యాబుద్దులు నేర్చుకున్న గ్రామాన్ని ఇంకా ఉన్నతంగా చేయాలనీ నిశ్చయించుకున్నాడు. అందరి చేతుల్లో నాగరికత చిహ్నానికైతేనేం, కమ్యునికేషన్ కైతేనేం, కాలక్షేపాని కైతేనేం, సెల్ ఫోనులు వాడడం బాగానే అనిపించింది కాని, పారిశుధ్యం, ఆరోగ్య నియమావళిలో స్పందన లేదు. మౌళిక సదుపాయాలలో ఇంకా వెనకంజ లోనే ఉన్నారు. మిత్రుడితో నా వంతు సహాయము "ప్రయిమరి హెల్త్ సెంటర్"కి సహాయము చేస్తానని, నీవు సర్పంచిగా ప్రతి ఇంటికి టాయిలెట్ సదుపాయం ఉండేలా చూడమని, ఆ నిమిత్తము కూడా నిధులు సేకరించి పంపిస్తానని హామీ ఇచ్చాడు. మనసుకి ఎంతో తృప్తి అనిపించింది. ప్రక్కనే ఉన్న శ్రీమతి కూడా" ఈయన ఎప్పుడూ గ్రామాన్ని గురించి తలచుకుంటేనే ఉంటారు" అంటూ "మంచి నిర్ణయం తీసుకున్నార"ని భర్తను అభినందించింది. "అమెరికాలో ఎలానూ డాలర్లలో ఏదో విధంగా విరాళాలు ఇస్తాం కదండీ. సొంత ఊరుకి చేస్తే ఆ ఊరి ప్రజల ఆశీస్సులు కూడా మన పిల్లలకి ఉంటాయి. ఇంకేమి ఆలోచించకండి వెంటనే చెక్కు వ్రాసి ఇవ్వండి" అని ప్రోత్సహించిన భార్య వైపు ఆప్యాయంగా చూసాడు మూర్తి. తను తరచుగా అనుకునే 'వ్యక్తిగా ఎదగాలి, కుటుంబ శ్రేయస్సు, సామాజికస్పృహ అనేవి ప్రాధా న్యతక్రమాలుగా ఉండాలి', ఈ క్రమంలో కొంత వరకు సఫలత పొందినట్లే అనిపించింది. రామాలయం వెళ్లి పూజ చేయించి, బంధుమిత్రుల వద్ద వీడ్కోలు తీసుకొని విమానాశ్రయానికి బయలుదేరాడు భారమైన హృదయంతో. '**జన్మభూమి అంటేనే పుణ్యభూమి. జనని జన్మ భూమిశ్చ స్వర్గా దపి గరీయసీ**' అనుకున్నాడు. మళ్ళీ అంతలోనే తన విద్యార్హతలకు తగిన అవకాశములు కల్పించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి, ఆర్ధికంగా ఉన్నతుడ్నిగా చేసి అయిన వారి అవసరాలలో ఆదుకొని ఉడతా భక్తిగా గ్రామాభివృద్దిలో పాలుపంచుకోవడానికి తోడ్పడిన "అమెరికా" దేశానికీ కృతజ్ఞతలు ప్రకటించుకున్నాడు. సెల్ రింగ్ టోన్ నుండి '**పుణ్యభూమి నాదేశం నమోనమామి - జన్మభూమి నాదేశం సదాస్మరామి**' వినిపిస్తుం టే అలవాటుపడిన, అలసత్వం ఎరుగని అమెరికా జీవన విధానంలోకి అడుగుపెట్టాడు శ్రీనివాసమూర్తి హుందాగా. ఇంటికి వెళ్ళగానే పిల్లలు ఇండియా నుండి వచ్చిన వాళ్ళ క్షేమసమాచారములు కనుక్కొంటూ, విశేషాలు తెలుసుకుని '**యు డిడ్ ఎ గుడ్ జాబ్ డాడ్**' అని అంటుంటే మరింత ఆనందించాడు.

---

ప్రసాద్ తన స్టెనోగ్రాఫర్‌ను ప్రేమించి, పెళ్ళి చేసుకున్నాడు. "ఎలా ఉంది కాపురం?" పలకరించాడో మిత్రుడు. "ఇప్పుడు ఆమె డిక్టేట్ చేస్తోంది!!!" దిగులుగా చెప్పాడు ప్రసాద్.

---

"నిన్న రాత్రి భయంకరమైన తల నొప్పితో బాధ పడ్డానురాము తో అన్నాడు నవీన్. "అవునవును. ఆ తలనొప్పి సినిమా హాల్లో నీ పక్క సీటులో కూర్చుని ఉంది కదా. నేను కూడా చూశాను. ఎవర్రా ఆ తలనెప్పి " ఆశ గా అడిగాడు రాము.

# వినండి నా కథ

కొమరవోలు సరోజ

నేను పుట్టింది డిసెంబర్ లోనండి. చచ్చే చలి.

మా అమ్మకు సి సెక్షన్ చేసి నన్నీ లోకంలో పడేసారు. ఒక్క నిమిషం క్రిందటివరకు అదో ప్రపంచం. ఈ భూమి మీద పడగానే ఇదొక వింత మాయాజాలం. అప్పటి వరకూ ఏవేవో జ్ఞాపకాలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న నాకు ఎవరో నా బుగ్గ మీదా.. బమ్మమ్.. మీదా చిన్నగా కొట్టినట్లు , కొద్దిగా గిల్లినట్లు ...ఇంకా చెప్పాలంటే ," చిటికె" వేసినట్లు చురుక్కుమంది . ఆ దెబ్బకి గా గారిహ్ ఏడ్చేసాను. మర్నాడు మా నేనీ ( అమ్మమ్మ), మా నానమ్మ, తాతా, నా బిగ్ బ్రదర్ మూడేళ్ళ సమిక్ , ఇంకా ఎవరెవరో ఫ్రెండ్స్, బిలబిల్లాడుతూ వచ్చేసారు. అందరు వచ్చేసి నన్నో రబ్బరు బొమ్మలాగా ట్రీట్ చేసి హడావుడిగా ఫోటోలే ఫోటోలు! వీళ్ళ హడావుడి చల్లగుండ! అని నవ్వుకున్నాను. నా మేనత్తలిద్దరూ బోల్డు ఖర్చుపెట్టి పెద్ద ఫ్లవర్ అరెంజ్ మెంట్, దాని మధ్యలో నాకంటే కనీసం రెండు రెట్లున్న పెద్ద టెడ్డి బేర్ని పెట్టి, “దిస్ ఈజ్ ఎ బేబీ గర్ల్” అని లేత గులాబీ రంగు అక్షరాలతో అందంగా అలంకరించి మరి పంపించారు. వీళ్ళందరూ బేబీ గర్ల్, బేబీ గర్ల్ అని ఒక్కటే గోల!

" నేనేమన్నా గర్ల్ ని కాదు బాయ్ నని చెప్పానా వీళ్ళందరికీ! మరి ఈ హంగామా ఏమిటి బాబూ?"

నాలుగో రోజు మా నాన్నా, అమ్మా మహా సరదా పడిపోతూ నన్ను ఒక లగేజ్ లాగా ప్యాక్ చేసి, ఇంటికి తీసుకొచ్చి, గోడలకు లేత గులాబీ రంగు వేసిన గదిలో గులాబీ రంగు క్రిబ్బులో అదే రంగు దుప్పట్లలో చుట్టి మరీ పడుకో బెట్టారు. ఇదొ గోల! ఎటు చూసినా పింక్ మయం. చూడ బోతే ఈ ఊరూ, దేశం , చెట్లు చేమ లూ అన్ని పింకేనేమిటి కొంపదీసి! అట్లాగైతే కష్టమేనే! అనుకు న్నా. ఏదైనా అతి అయితే చిరాకే కదండీ! అందుకే గూగుల్, యాహూ, డాట్ కం , డాట్ నెట్, బ్లూ టూత్, ఐస్ క్రీం, టాబ్లెట్ అని ఇల్లెగిరిపోయేలా ఏడ్చాను. గ్రయిప్ వాటర్ పొయ్యమని ఒకరు, వద్దని ఇంకొకరు, డాక్టర్ దగ్గరకెళ్ళాలని ఒకరూ చర్చించుకోటమే గానీ, ఒక్కళ్ళకు కూడా ఈ పింక్ కి బదులు రెడ్, గ్రీన్, ఎల్లో ఇంకా బ్లూ ఇన్నిరంగులు న్నాయి కదా! మారుద్దామని తోచకపోయే! ఎంత ఏడ్చినా నా దుఃఖం నాదే, నా గూగుల్ ఏడుపూ, యాహు ఏడుపూ వీళ్ళకేమి అర్థం కాలేదే! అని ఆలోచిస్తూ నిద్రలోకి జారి పోయాను. ఆ నిద్రలో ఒకసారేమో పకపక నవ్వాను. మరొక సారే మో ఎవరో కొట్టినట్లు ఏడ్చాను. మాయలో పడ్డావుగా! బాగా తిని హాయిగా నిద్రపో! ఇంకో ఇరవై ఏళ్లవరకు పనిచేయనక్కర్లేదు అన్నాడు దేవుడు, అందుకని ఆ నవ్వు. నువ్వేమి పనిచేయ్యటం లేదు అని నా వీపు మీద కొట్టాడు దేవుడు. మరి నాకు నొప్పి పుట్టదా? అందుకే ఆ ఏడుపు . నా బాధ ఈ రకంగా వుంటే నన్ను ఉయ్యాల్లో వేసారు. మా పద్మజ అత్త. కొలంబస్ నుంచి, శిరీష అత్త బఫేలో నుంచి వచ్చారు. శిరీష అత్త నాలాగే ముద్దుగా వున్న ఉయ్యాల తెచ్చింది. ఆ ఉయ్యాలంతా మంచి వాసనలు గుబాళించే తెల్లని మల్లెపూల మాలలతో అద్భుతంగా అలంకరించారు. థాంక్ గాడ్ కనీసం యిక్కడైనా రంగు మార్చారని సంతోషిస్తూ వచ్చిన వాళ్ళందరూ ఉయ్యాల ఊపుతూ పాటలు పాడుతుంటే ... మై మరచి నిద్ర పోయాను..

ఆ నిద్రలో ఏమిటో తమాషాగా మా అమ్మ పొట్టలో ఉన్న ప్పటి లాగా అనిపించింది. గత జన్మ తాలూకు వాసన కాబోలు!

అదేదో ముంబయ్ అంటున్నారు. చెంబూరంటున్నారు. మాటుంగా అంటున్నారు. వడాల అంటున్నారు. ఇంకెవరో వచ్చి, థానే అంటున్నారు. కొంతసేపటికి. కళ్ళు విప్పి చూసాను. అంద రూ నన్నే చూస్తున్నారు. "ఒహ్ వీళ్ళందరూ కూడా పింక్ డ్రెస్ లే తెచ్చారా ఏమిటి!" ఇంక ప్రతి రోజూ పింకే వేసుకోవాలి కాబోల నుకున్నాను. వీళ్ళు కెనడా, అమెరికా, న్యూ జెర్సీ, టొరంటో, చీరలు, నగలూ డాలర్లు అని కబుర్లు చెప్పెసుకుంటున్నారు. అన్నిట్లోకి ‘డాలర్లు’ అనే పదం నాకు భలే నచ్చింది. అందుకే ఈసారి ఏడిస్తే డా ... ల ... రూ ... డా ... ల ... రూ అని ఏడవాలని డిసైడ్ చేసుకున్నాను.

నాకిప్పుడు తొమ్మిది నెలలండి. అన్నప్రాసన జరిగి కూడా సుమారు మూడు నెలలైంది. మా మామ బొంబాయి నుండి వచ్చి అన్నప్రాసన చేసాడు. అప్పటికింకా పాకటం సరిగ్గా రాదు కానీ మొదట పుస్తకం, పెన్ను, నగలూ, డబ్బు అదీ యు. ఎస్. డాలర్స్

గట్టిగ పట్టేసుకున్నా. ఇప్పుడు బాగా పాకటం వచ్చేసింది. నాలుగు మూలలకు వెళ్లి సరిగ్గా క్లీన్ చేసారో లేదో చూసి ఏ నలుసు కనపడినా ఎవరూ చూడటం లేదులే అని గబుక్కున నోట్లో వేసే సుకుంటాను. అత్తా, తాతా, థాంక్ యు, బై బై అని మాటలుకూడా నేర్చు కున్నాను. నాకైతే మా అమ్మ, నాన్నే బాగా నచ్చుతారు. కానీ మా అమ్మ నాకా రుచి, పచిలేని బేబీ ఫుడ్ పెడుతుంది. నేను చెబితే వింటారా ఏమన్నానా? అందుకే గట్టిగా తోసేస్తాను అప్పుడా ఫుడ్ అంతా క్రింద పడిపోతుందిగా! అందుకని. నానమ్మేమో దోశ , ఇడ్లీ , పూరి, గారె లాంటి యమ్మి యమ్మి ఫుడ్స్ ఇస్తుంది నా టమ్మీ కి. మా అమ్మ ఈ రోజు మధ్యాన్నం నానమ్మకు చెప్పింది, "మీరు ఇలాంటివి పెట్టొద్దు. రాత్రంతా పిల్ల. నిద్ర పోలేదు." అని. నాగుండె దడ దడ అంటే నమ్మండి. రేప ట్నుండి ఇంత రుచి కరమైన ఫుడ్. మిస్సయిపోతానని.

నాకన్నిటికంటే మంచి నీళ్ళు మహా ఇష్టం. ఇంచక్కా లొట్ట లేసుకుంటూ తాగుతాను. నానమ్మ"అకాయి జోల" తాగుతుంది చిన్న కప్పులో. నాక్కూడా ఇస్తుందేమో అనుకుంటే ... వూ ... హు... ఒకవేళ ఇచ్చినా ఆ కప్పు ఆరు సార్లు కడిగి. మంచి నీళ్ళే ఇస్తుంది. ఈ రోజు సాయంత్రం మా అమ్మ చూడకుండా నానమ్మ మంచి స్నాక్ పెట్టింది. ఒక సీరియల్ బవుల్లో ఖట్టా మీటా మిక్స్ వేసింది, అందులో ఛీరియోస్, టొమాటో, కారెట్, బ్రోకలి మిరియా లపొడి వేసి ఇంచక్కా కలిపి తను తింటూ, నాకు పెట్టింది. ఆ రుచి నాకు పెట్టి పిచ్చి బేబీ ఫుడ్ లాగా కాక గొప్ప రుచిగా వుందిలెండి.

"డిసెంబర్ పదహారున నా బర్త్ డే వస్తోంది. మా అమ్మ, నాన్న ఒక పెద్ద పార్టీ, మా నాన్నమ్మ, తాతా ఇంకో పెద్ద పార్టీ. మా అత్తా లిద్దరూ మాంచి మాంచి కేక్స్ చేసి తెస్తారు. మా మమ్ తయారీ, వెజ్జీ బిరియాని చేస్తుంది. నానమ్మ రవ్వలడ్డు, బుంది లడ్డు, మిరపకాయ బజ్జీలు చేస్తుంది. మావూళ్లో మల్లె పూలు ఎప్పుడు కావాలన్నా దొరుకుతాయి. వింటర్ టైంలో బయట స్నో లో మాంచి ఇల్లు కట్టు కోవచ్చు.

మా మాసీ ఇంట్లో పెద్ద వూయలుంది. అందరం వూగితే భలే గమ్మత్తుగా ఉంటుది కదూ! మీరు మాత్రం నాకు పింక్ బట్టలు తేకండి ప్లీజ్! ఈ పింక్ చూసీ చూసీ నా మతి పోతోంది బాబూ! ఏ గ్రీనో, వైటో, యల్లోనో అయితే హాయి కదా!"

"మరచి పోకండే!" మీ బేబీ దియా, టొరంటో.


CITIAIR TRAVEL
888.248.4697
Lowest Airfare Challenge
CITIAIR
Cheap Airfares to India
All Airlines
British Airways,Qatar,
Etihad, Emirates, Air India,
Gulf, Luftansa, and more

Livingston Pediatrics
You are our top priority!
American Academy of Pediatrics
About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.
We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.
Full modern office with electronic medical records.

Dr. Ramalakshmi Yeramilli, MD
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick
www.livingstonpediatrics.com
New Patients Welcome!
We handle the health care needs of infants, children and adolescents.
732-246-7171
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu
Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only
Accepting Most Insurances

## సినీ రంగ సంగీత సాహితీ వనము

**"సాయిలక్ష్మి", హామిల్టన్, ఒహాయో**

సినీ రంగ సంగీత సాహితీ వనము అపురూప, అందమైన, సప్తవర్ణ మిళిత పరిమళ భరిత పుష్పాలతో సుమధురంగా అలంక రించుకొని ప్రకృతిని (మన) అలరించి పరవశముతో కరిగిస్తుంది. "ఆమని! హాయిగా పాడవే..." కరిగించి, కలిగించిన ఆ ఆనందం దివినుండి దిగివచ్చిన పారిజాత పుష్పాలవోలె పారవశ్యము మది లో ఓలలాడుతుంది. "ఎటో వెళ్లి పోయింది మనస్సు...", "ముందు తెలిసినా ప్రభూ ... ఈమందిర మిటులుంచేనా... అందముగా నీ కనులకు విందు లుగా వాకిటనే సుందర మందారకుంద సుమధుర సుమదళ ములు పరువానా" అనే భక్తి చంపాకశోక పున్నాగ పుష్పాలెన్నో.

"దినకరా శుభకరా..." ఉదయారుణసంధ్యలు ప్రసరించే సూర్య నమస్కారమే జీవన సరళుల శ్వేత వర్ణ కలువలు, పద్మ రాగ రంజిత తామరలు. సుఖాన్ని, శుభాన్నిచ్చే భక్తిరసదాయక నవరాగ రస పరిమళ భరిత శివలింగ నాగమల్లెలే. "శారదాదేవి మంది రమే..."(జయభేరి) స్వర, సాహితీ జ్ఞాన సంపదతో కూడి, మదిని ఉల్లాసముతో చేకూర్చే సుగంధ పుష్పం. దివారాత్రాలు మనిషి(జీవి) మనుగడకు ఆలవాలు. "పగలే వెన్నెలా...జగమే ఊయలా", "జాము రాతిరి...జాబిలమ్మా, జోలపాడనా ఇలా, జోరుగాలిలో జాజికొమ్మా, జారనీయకే కలా, వయ్యారి వాలు కళ్ళలోనా, వరాల వెండి పూల వానా, స్వరాల ఊగువేళ..." నిశ్శబ్దములో కూడా స్వరాల సంగీతాన్ని వినిపించగలదు ఈ సినీ సుమం.

పుట్టుకతో అమ్మ ఒడి అనురాగం, ప్రేమ జీవి జీవితాన్ని తీర్చి దిద్దేది. లాలి పాటలు, అనురాగ, ప్రేమ గీతాలలో భావ ఆంతర్యము, అంతరాలు ఎన్నో ఉన్నా, అనుభవము మాత్రము జీవి స్వానుభవమే. చలింప చేసేవి ఈ సంపెంగలే. పంచభూతాల రసమయ జగతి మనిషికి స్వధర్మముగా ఉంది. అటువంటి పంచభూతాలను సందేశముగా "ఆకాశవీధిలో హాయిగా ఎగిరేటి...(మల్లీశ్వరి), "చిరుగాలి చెప్పవే...", "ఓ వానా పడితే ఆ కొండా కోనా హాయి, ఊరొచ్చే పలికే సంపంగి భావాలోయి,

కోయిలకే కు, కు, కు, కూ, ఎద హరి కాంభోజి, సంగీతమంటేనే హాయి, హాయి,నదిలోనే లహరి లాలీ, పసిమువ్వల్లో సన్నాయి, గీతాలు వింటేనే పుట్టే హాయి, జగమంతా సాగే.. ఈ వొడుపు కావాలి, సాగిందే నాలో సరిగమపదనిసరీ... ఈ మధుర సుధా సంగీతిక గానంలో కాక చిన్న శబ్ద ప్రయోగము మోమున మధుర దరహాస వీచిక తరంగాలు ఉత్పన్నమవుతాయి..." ఉప్పొంగెలే గోదావరి, ఊగిందిలే చేదోవరి, పూదారిలోనీలాంబరి, మాసీమకే చినాంబరి, వెతలు తీర్చు దేవేరి, వేదమంటి గోదారి, శబరి కలిసిన గోదారి, రామచరితకు పూదారి..." బ్రతుకుతో ముడిపెట్టిన కవికి జోహార్లు. అగ్ని జఠరాగ్ని మంటలు, ప్రేమ, విరహాగ్నులు, నీరు-జలకాలాటలలో..." హాయిని, ఆనందాన్ని మనోభావాలని వర్ణించే సుందర స్వప్న ఊహాలోకాలకి ప్రతికలు ఈ మల్లెలు, మాలతులు.

భౌతిక ప్రపంచంలో ఉండే శుకపికాలతో ముచ్చట్లు, "రామచిలుక తెలుపవే ప్రేమలేమిటో.. రాగమా సరాగమా.. ", "ఎందుకేనికింత తొందరా.. ఓ చిలుక నా చిలుక, ఓ రామ చిలుకా..", "కోయిల పాట బాగుందా కొమ్మల సడి బాగుందా పున్నమి తోట బాగుందా వెన్నెల సిరి బాగుందా అందమైన మల్లెమాల బాగుందా అల్లిబిల్లి మేఘమాల బాగుందా చిలుకమ్మా చెప్పమ్మా..." ఓ హో హో పావురమా...", జంతుజాలాలతో సందళ్ళు, "కోతి బావకు పెళ్ళంట.. కోవేలతోట విడిదంటా..", "జాజి మల్లీ తోటలో ఊసులాడే గోరువంక...", "మల్లియలారా మాలికలారా..." అంటూ తమ సొద కథలు చెప్పే మొల్లలు, జాజులెన్నో. చెట్టూ పుట్టా, పండు కాయ, పువ్వు పిందె, భ్రమర భ్రమల భావ బంతిపూలెన్నో. "మాపెరటి జాంచెట్టుపై నన్ని కుశలమ్మడిగే మాతోట చిలకమ్మ నీకోసం ఎదురేచూసే...", కందిరీగ నడుమ ఉన్న చిన్నది కత్తిలాగా దీని చూపు ఉన్నది...", "జోరుమీదున్నావు తుమ్మెదా... నీ జోరేవరికోసమే తుమ్మెదా".

ప్రకృతి పురుషులు ఈ సృష్టికే నాంది, ప్రకృతిని వర్ణించడమే కాక దానికి మూలమైన కన్నియల రమ్య వర్ణనలు కవి సర్వజ్ఞుల సామర్థ్యమే. కన్నెల వలపు హోయల చామంతులు, కుందనాల బొమ్మల హావ భావ సంపంగులు, ఒప్పులకుప్పల మేని తళుకుల అడవి మల్లెలు, అపరంజి బొమ్మల అల్లరుల దొంతర సెంటు మల్లెలు నవరస కవితా సంగీత గీతికా పుష్ప గుచ్ఛాలెన్నో.

"నిలువవే వాలుకనులదానా వయ్యారి హంస నడకదానా ...", "నిలువుమా, నిలువుమా నీలవేణి...", "ముద్దబంతి పూవులో మూగకళ్ళ ఊసులో...", కాటుక కాళ్ళ ఊసులు, ఊహలు మన ఊహల కందే అంబరాలు కనకాంబరాలు కాదా! కుర్రకారు కుప్పెగంతులు, గల్లంతులు, సందళ్ళు, సవాళ్లు గుండెల్లో తీయని గుబులు పుట్టించే మధు మందారాలెన్నో.

"జగడ, జగడ, చేస్తాం, రగడం రగడం దున్నేస్తాం ఎగుడుదిగుడుగా గగనం..." బాటనీ పాఠముంది. మాటనీ ఆట ఉంది, దేనికో ఓటు చెప్పరా, హిస్టరీ లెక్చరుంది, మిష్టరీ పిక్చరుంది..." ఇది కుర్రకొర్రగల్లంతే! కవి ధీమా! "మాటే మంత్రమూ, మనసే బంధమూ ఈ మమతే ఈ సమతే మగళ వాద్యము, ఇటు కళ్యాణం, కమనీయం, జీవితం...". "పెళ్ళంటే పందిళ్ళు, సందెళ్ళు, తప్పెట్లు, తాళాలా మూడే ముళ్ళు, ఏడే అడుగులు, మొత్తం కలిపి నూరేళ్లు...", "శ్రీరస్తూ శుభమస్తు...శ్రీకారం చుట్టుకుంది పెళ్లి పుస్తకం, ఇక ఆకారం దాల్చుతుంది కొత్త జీవితం..." అన్న పెళ్ళితంతు మూడు ముక్కల్లో చెప్పగలిగే రస హృదయుల ధవళ నందివర్ధన పుష్ప గీతికలు.

శృంగారపు సిగ్గునిగ్గులు, శయనపు శోభనాలు ఒకదానికి ఒకటి అల్లుకున్న "ఓం నమః అధరజతులకు ఓం నమః, మధుర స్మృతులకు ఓం నమః హృదయలయలకు...", "నాగమణీ, నాగమణీ సందెకాడా..." పరువం వానగా నేడు కురిసిందిలే, ముద్దు మురిపాలలో నేను తడిసేనులే, నా ఒడిలోన ఒక వేడి సెగ రేగేలే, నాహృదిలోన ఒక తోడు ఎద కోరేలే...", "మనోహరా నా హృదయమునే ఓ మధువనిగా మల్చినానంటరతీవరా తెనెలనీ ఓ తుమ్మెదపై తాగి పొమ్మంటా..." నవ వర్ణపు గులాబీ తీగలే..." చిన్న చిన్న ముళ్ళతో అప్పుడప్పుడు సభ్యతా ప్రపంచానికి దూరంగా ఉంచినా గుండెలోతులను రంజింపజేసే నవరస ఝురుల గులాబి సుగంధాలు గులాబిపే. ఇలాటివే రెండు అర్థాల పాటలు కవి భావ సౌందర్యాన్ని పద సౌభాగ్యాన్ని అపురూపంగా మలచి సంఘాన్ని సభ్యతాసభ్యతల మధ్య ఊపుతాడు. "జింతాతా, జింతాతా, జింతాతా...నవలోకములో ప్రాశస్త్యం పొందింది. తెల్లచీర కట్టుకొన్న చిన్నదీ..." "సరికొత్తచీర ఊహించినాను, సరదాల

సరిగంచు చీర, మనసు, మమత పడుగు పేక చీరలో చిత్రించినాను, ఇది ఎన్నో కలల కలనేత, నా వన్నెల రాశికి సిరిజోత...", ఈ సినిసాహితీ వనంలో కలగా పులగపు రంగులతో, నవ రాగాలతో పడుగు పేకల చీర సొబగులు భామ అందాలను, నాగుబాములాటి నీలవేణులను వర్ణించే కవితావేణి మాలికలు ఎన్నో. నవ్వుల పువ్వులు, హాస్యము మనిషికి శోభనిచ్చేవి. మతిని పదును పెట్టేవి జోకు పాటలు కొబ్బరి పువ్వులే. ఆహారం(అన్నం) పరబ్రహ్మ స్వరూపం , జీవనాధారం. "వివాహ భోజనంబు వియ్యాలవారి విందు...", "గుత్తివంకాయ కూరోయి బావా, కోరి వండినానోయి బావ...", "ప ప ప పప్పు దప్పళం అన్నం నెయ్యి వేడి వేడి అన్నం, కమ్మని పప్పు, కాచిన నెయ్యి, భోజనం, వనభోజనం..." దృశ్యపరంగా, నటకుడి లక్షణాలకు సరితూగే విధముగా వ్రాసిన జూకా మల్లెలు.

జీవనానికి అర్ధము అర్ధమే (డబ్బు). సుఖదుఃఖాలలో ఆదుకునేది అదే "డబ్బు, డబ్బు.. రైలు బండిని నడిపేది పచ్చ జెండాలే, బ్రతుకు బండిని నడిపేది పచ్చనోటులే..." "అయ్యో అయ్యో జేబులో డబ్బులు పోయెనే..." అనుకుంటూ జీవనతరంగాలలోని స్వభావాలు, అలవాట్లు, వ్యసనాలు. కళలు కవి హృదయానికి క్షుణ్ణంగా అర్ధమయ్యే నూరు వరహాలు.

జీవితము జనన మరణాలు, భయభ్రాంతులు, జయాపజయాలు, సుఖదుఃఖాల, అదృష్టదురదృష్టాలతో ఒడిదుడుకుల ద్వంద్వములతో ఉంటుంది. వీటినుండి మనిషి బయటపడాలంటే "మౌనంగానే ఎదగమనీ మొక్క నీకు చెబుతుంది, ఎదుగుతున్నకొద్దీ ఒదగమని అర్ధము అందులో వుంది, అపజయాలు ఉన్నచోటే గెలుపు పిలుపు వినిపిస్తుంది. ఆకులన్నీ రాలినచోటే కొత్త చిగురు కనిపిస్తుంది...", "జగమే మాయ, బ్రతుకే మాయ, వేదాలలో సారమింతేనయా ...", "కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్, ఓడిపోలేదోయ్, కుడిలో దూకి ఎదురరీదక, మునకే సుఖమనుకోయి ...", "మనసు గతి ఇంతే, మనిషి బ్రతుకింతే, మనసున్న మనిషికి సుఖములే...", మనిషి మనస్సుకు బలాన్ని, ఆత్మబలాన్నిచ్చే అర్ధవంతమైన ఆధ్యాత్మిక శక్తినిచ్చే తులసిదళ కదంబాలెన్నో ఈ సినీవనంలో. "ఊరికే చిలకా వేచి వుంటాను కడవరకూ, వెల్లువైనావు ఎదవరకు, చెలివై, సఖివై రెండు హృదయాల కధవి నువ్వు, బ్రతుకే బరువై నీదు విరహాల కబురు, కాటుక కళ్ళతో కాటువేశావు నన్నెపుడో, కాలం చెరిపే ఇంత మన్నేసి పో ఇపుడూ..." రాలేటి పూలకు రాగాలెందుకే, తోటమాలి తోడు లేదులే, వాలిపోయే పొద్దుకు వరాలెందుకే, ...చీకటాయేలె" అన్న మొగలిపూలు శివార్పణలే.

ఇంకా గుర్తొస్తున్నాయి.. "కిన్నెరసాని వచ్చిందమ్మా ఎన్నెలపైటేసి", "ముదినేపల్లి మది చేలో ముద్దుగుమ్మా...", "ఓ రంగయో, పూలరంగాయో ..." జానపద గీతాలు. "అందంగా లేనా, అసలే బాలేనా, నీ ఈడూజోడూ కానా...", "టిప్పులు, టప్పులు, దుప్పటి చిల్లులు, గాలి హోరు జల్లులు, నీటిలో చేపలు, చేతిలో పాపలు, చెంగుమన్న నీటి జల్లులు...", "పలుకులు జిగిబిగి పలికిన ఓ మైనామైనా...", గుర్తుకొస్తున్నాయి. ఈ వనము లోని లావణ్యపు పచ్చని లాహిరిలో చిన్నారి రంగురంగుల గరిక పూలు. ఈ కొంగులో ఎన్ని తెంపుకొను, ఎన్ని నింపుకోను. "ఇంకా, ఇంకా, ఇంకా, ఇంకా..."

ఇటువంటి ఈ సినీరంగ వనములో ఎన్నో స్వర గంగా ప్రవాహమే "స్వర రాగ గంగా ప్రవాహమే. ఆధ్యాత్మ సంధానయోగమే, ప్రాగ్దేవ సంకేతశాలికే, పలికే కురు గీతికా, సరసిరుహ మాలికా" (సరిగమలు). "ఆకులో ఆకునై, పువ్వులో పువ్వునై, కొమ్మలో కొమ్మనై, నునులేత రెమ్మనై" ఈ సినీ వనములో దాగిపోనా, ఎటులైనా ఇచటనే ఆగిపోనా....


(నన్ను ఈ విషయము గురించి ఆలోచింపజేసి వ్రాయించినందుకు భావరాజు భారతికి కృతజ్ఞతాభివందనములు).

---

"ఏంటిది?" ప్రశ్నించాడు బాస్. "డాక్టర్ సర్టిఫికెట్", చెప్పాడు ఉద్యోగి. "ఎందుకు?" సందేహంగా చూసాడు బాస్. "నేను వారంరోజులు పనిచేయలేనని." "నువ్వు పనిచేయలేవని చెప్పడానికి డాక్టర్ సర్టిఫికెట్ ఎందుకు? నేను చెప్పలేనా?" విసుక్కున్నాడు బాస్.

---

"సార్ టైమెంతయింది?" అడిగాడు సుధీర్. "తొమ్మిదీ పది" చెప్పాడు వాచి చూసి శంకర్. "కరెక్టుగా చెప్పండి సార్. మరీ గంటతేడాతో చెబుతారేం"! విసుకున్నాడు సుధీర్.


ASLC
ALL STATE LENDERS CORP
LICENSED CORRESPONDENT MORTGAGE LENDER - FL, NJ DOBI
$0* CLOSING
COST REFINANCE
*For qualified borrowers only.
ALL STATE LENDERS CORP.
LICENSED CORRESPONDENT MORTGAGE LENDER - FL, NJ DOBI
2088 US Hwy 130,
Monmouth Jct., NJ 08852
Ph.: 732-951-0333 Fax. 732-951-0311
www.MeriMortgage.com

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o Uppala Anantha Sudhakar**
**193 Linda LN, EDISON, NJ 08820**

PRSRT STD
US Postage PAID
Permit #6
New Brunswick, NJ

**Return Service Requested**

************************************************************************************


# IN MEMORY OF SHANTHI SRIKONDA

## DECEMBER 27, 1941 - JUNE 11, 2001



There are two important milestones
this year I keep wondering
how happily you would have reacted
First, I started the final chapter of my life
I remember how hard you worked
to surprise me for my 50th Birthday
Without you this year's birthday
was not the same
Second, this year is the
40th Anniversary of the Travel Agency
Your service to customers with a smile
always made them to come back
Even after 12 years many of them
remember whenever they see
the empty chair in the office
I owe it to you for giving me
the courage and strength to continue

The grand children are growing up so fast
Raina & Nalin are doing well at school
Shanivi won a Presidential award
along with many other awards at school
Our 7 year old grandson, Vikram,
is excelling in High School plays
And loves and started to sing
Bollywood songs
You would have been so proud of all of them
As you were when our boys were growing up and how you gave up your own career
Thank you for a being a caring mother, wife and a wonderful companion



***Your childhood sweetheart***
***and always loving husband, Satya***

***Shashi, Vijaya and Shanivi***
***Sanjay and Nalin***
***Susheel, Susan, Raina and Vikram***

***June 11, 2013***